విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్
చల్లా శ్రీకాంత్



# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 247 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | గురువారం 10 అక్టోబర్ 2024 | పేజీలు : 8 వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 247 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 10 THUSDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00


## జమిలి ఎన్నికలకు జైకొడదాం:సీఎం చంద్రబాబు



విజయవాడ: జమిలి ఎన్నికలకు దేశమంతా సంపూర్ణ మద్దతు తెలపాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. దేశంలో సుస్థిర పాలన ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు.రాష్ట్రానికి అతిపెద్ద అరిష్టం జగన్ అని దుయ్యబట్టారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఎట్టిపరిస్థితుల్లో ప్రైవేటుపరంకాకుండా అడ్డుకుంటామని స్పష్టంచేశారు. ఈ మేరకు ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. "ఏటా ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు రావడం వల్ల అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుంది. పార్లమెంటు, అసెంబ్లీ, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటుంది. అన్నింటికీ ఒకేసారి ఎన్నికలు జరిగితే అభివృద్ధిపై దృష్టిసారించవచ్చు. ఇతర దేశాల్లో వృద్ధుల సమస్య పెరుగుతోంది. యువత.. మన దేశానికి గొప్ప బలం. విధ్వంసకర పాలన వల్ల రాష్ట్రం ఎలా ధ్వంసమైందో గత ఐదేళ్లలో చూశాం. సుపరిపాలన వల్ల వచ్చే లాభాలను ప్రజలు చూశారు గనకే హరియాణాలో మూడోసారి భాజపా అధికారంలోకి వచ్చింది. భాజపా అగ్రనాయకత్వం పనిచేసే విధానం వల్ల హరియాణాలో గెలిచారు" అన్నారు.

**హరియాణాలో 'హ్యాట్రిక్' విజయం.. ఎన్డీయేకు శుభసూచికం**

హరియాణాలో భాజపా హ్యాట్రిక్ విజయం ఎన్డీయేకు శుభసూచికమని చంద్రబాబు అన్నారు. ప్రధాని మోదీపై నమ్మకం ఉంచిన ప్రజలు.. సుస్థిరత, అభివృద్ధికే ఓటేశారన్నారు. అటు జమ్మూకశ్మీర్‌లోనూ బలమైన పార్టీగా భాజపా ఎదిగిందన్నారు. భాజపాకు ఓట్ల శాతం బాగా పెరిగిందని చెప్పారు. మంచి పనులు చేసే ప్రభుత్వాలను ప్రజలు ఆదరిస్తారని చెప్పారు. మహారాష్ట్ర, ఝార?ండ్‌లోనూ ఎన్డీయేకు మంచి ఫలితాలు వస్తాయని చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు.

**ఈ నెల 10న ఏపీ క్యాబినెట్ భేటీ.. పలు కీలక ప్రతిపాదనలపై చర్చ!**

సచివాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ క్యాబినెట్ సమావేశం జరగనుంది. ఈ భేటీలో పలు కీలక ప్రతిపాదనలపై చర్చించనున్నారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్‌లో స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపుపై కేబినెట్ నిర్ణయించే అవకాశం ఉంది. చెత్త పన్ను రద్దు ప్రతిపాదనపై చర్చించి రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. 13 కొత్త మున్సిపాలిటీల్లో 190 కొత్త పోస్టుల భర్తీ ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనుంది. రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు పాలక మండళ్ల నియామకంలో చట్ట సవరణకు కేబినెట్ ముందుకు ప్రతిపాదన రానుంది. దేవాలయాల పాలక మండలిని 15 మంది నుంచి 17 మందికి పెంచే ప్రతిపాదనపైనా క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.పాలక మండళ్లలో ఇద్దరు బ్రాహ్మణులను సభ్యులుగా నియమించే అంశంపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. దేవాలయాల్లో ఛైర్మన్ సహా 17 మంది పాలక మండలి సభ్యుల నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 5 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉన్న 1200 పైగా దేవాలయాల్లో ఈ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది. రాష్ట్ర శాసనసభ నిర్వహణ, ఆర్థిక సంవత్సరంలో మిగిలిన ఆరు నెలల కాలానికి బడ్జెట్ ప్రవేశ పెట్టే అంశంపై చర్చించే అవకాశం ఉంది. మల్లవల్లి పారిశ్రామిక పార్కులో భూ కేటాయింపుల విషయమై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

## సమాజంలో కాంగ్రెస్ విషబీజాలు నాటుతోంది



ముంబయి: ప్రధాని నరేంద్ర మోదీకాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. సమాజంలో కాంగ్రెస్ విష బీజాలు నాటుతూ..హిందువులను విభజించాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ముస్లింలను కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నారని దుయ్యబట్టారు. హరియాణా ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ(భాజపా) విజయాన్ని ప్రస్తావిస్తూ, అక్కడ కాంగ్రెస్ చేసిన కుట్రలన్నీ విఫలమయ్యాయని అన్నారు. మహారాష్ట్రలో రూ.7,600 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.హరియాణా ఎన్నికల్లో భాజపా చారిత్రాత్మక విజయం దేశ ప్రజల ఆలోచనను తెలియజేస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆదివాసీలు, ఇతర వెనుకబడిన తరగతులు (ఓబీసీలు), దళితులు భాజపాకు అండగా నిలిచారని పేర్కొన్నారు. "కాంగ్రెస్ తమ రిజర్వేషన్లను లాక్కొని తమను ఓటు బ్యాంకుగా వాడుకుంటోందని దళితులు గ్రహించారు. దేశంలోని రైతులను కూడా కాంగ్రెస్ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది. కానీ, తమకు కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ) ఎవరు ఇచ్చారో హరియాణా రైతులకు తెలుసు కాబట్టే వారు భాజపాను గెలిపించారు. ప్రజలు కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెప్పారు'' అని మోదీ అన్నారు.హరియాణాలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో ప్రజల్లో తమను తప్పుగా చూపించడానికి ఎన్నో కథనాలు రచించి.. ద్వేషపూరిత రాజకీయాలకు పాల్పడిం దని ఆరోపించారు. సమాజాన్ని నాశనం చేయడానికి పూను కున్న ఈ శక్తులన్నింటికీ రాబోయే ఎన్నికల్లో మహారాష్ట్ర ప్రజలు తగిన సమాధానం ఇస్తారని భావిస్తున్నట్లు పేర్కొ న్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రజలు భాజపా-మహాయుతి ప్రభుత్వానికి ఓటు వేయాలని కోరారు.

**కాంగ్రెస్ మండిపాటు..**

ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత పవన్ ఖేడా ఖండించారు. ప్రధాని రాజకీయ ప్రసంగాల కోసం ప్రభుత్వ కార్యక్రమాలను ఎందుకు ఉపయోగించు కుంటు న్నారని ప్రశ్నించారు. ఇలాంటి ప్రసంగాల కోసం ప్రజల డబ్బును దుర్వినియోగం చేయకుండా భాజపా సొంత సొమ్ముతో వేదికలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## హరియాణా ఎన్నికల ఎఫెక్ట్.. 'మహా' మిత్రపక్షంలో మాటామాటా



ముంబయి: హరియాణా ఎన్నికల ఫలితాల ఎఫెక్ట్ మహారాష్ట్ర రాజకీయాల్లో కనిపించింది. కాంగ్రెస్‌కు దక్కిన అనూహ్య ఓటమి..మహా మిత్ర పక్షాల్లో మాటామాటా అనుకునేదాకా వచ్చింది. హస్తం పార్టీ పరాజయంపై శివసేన(యూబీటీ) నేత సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలే అందుకు కారణం. సంజయ్ రౌత్ మాట్లాడుతూ.. "ఆర్టికల్ 370 రద్దు చేసినప్పుడే భాజపా ఓడిపోయింది (జమ్మూకశ్మీర్‌ను ఉద్దేశించి). ఇక హరియాణాలో ఇండియా కూటమి విజయం సాధించలేకపోయింది. ఒంటరిపోరులో గెలుస్తామని కాంగ్రెస్ భావించింది. వారు ఆప్ లేక సమాజ్‌వాదీ పార్టీతో పొత్తుపెట్టుకొని ఉంటే.. పరిస్థితి మరోలా ఉండేది. ఎన్నికల్లో భాజపా పోరాడిన తీరు బాగుంది. ప్రతిఒక్కరు కాంగ్రెస్ గెలుస్తుందని అను కున్నారు. కానీ జరగలేదు. సులభమైన పోటీలో ఓడింది. తగిన వ్యవస్థ ఉండటం వల్లే కమలం పార్టీకి గెలుపు సాధ్యమైంది. మహారాష్ట్రలో అలాజరగదు. ఎందుకంటే ఇక్కడ సీట్ల పంపకాలు పూర్తయ్యాయి. ప్రాంతీయ పార్టీ మద్దతులేకుండా ఏమీ జరగదు. ఆ పార్టీలు లేకుండా మోదీ ప్రధాని కాగలిగేవారు కాదు" అని వ్యాఖ్యలు చేశారు. అయితే సంజయ్ రౌత్ బహిరంగంగా ఈ మాట లు అనడంపై మహారాష్ట్ర కాంగ్రెస్ అసహనం వ్యక్తం చేసింది. మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నానాపటోలే.. రౌత్ వ్యాఖ్యలను ఖండించారు. "ఒక కూటమిగా ఉన్నప్పుడు అందు లోని నేతలు ఒకరినొకరు టార్గెట్ చేసుకోకూడదు. మహారాష్ట్ర, హరియాణాలో వేటికవే భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి. మహారాష్ట్రలో మరింత మెరుగ్గా పనిచేస్తాం. రౌత్ ప్రకటనకు ఆధారమే ంటో తెలియదు. కానీ ఇలా భాగస్వామ్య పార్టీపై నిందలువేయకూడదు'' అని స్పందించారు. అయితే హరియాణా ఎన్నికల ఫలితాలపై ఇండియా బ్లాక్‌కు చెందిన పలు పార్టీలు కాంగ్రెస్‌పై విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. అతివిశ్వాసం పనికిరాదని హితవు పలికాయి.

## హస్తం అతివిశ్వాసం.. ఢిల్లీలో ఇక ఒంటరి పోరు: ఆప్




దిల్లీ: హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అంచనాలు తలకిందులు కావడంపై ఆ పార్టీలో అంతర్మథనం మొదలైంది. అటు ఇండియా కూటమి పక్షాలు కూడా పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది.ఈ క్రమంలో దేశ రాజధానిలో మరికొన్ని నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు ఆమ్‌ఆద్మీ పార్టీ పేర్కొంది. కాంగ్రెస్ 'అతివిశ్వాసం' మితిమీరిందని విమర్శించింది."దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుంది. అతివిశ్వాసంతో ఉన్న కాంగ్రెస్, అహంకార భాజపాపై పోటీ చేసే సామర్థ్యం మాకు ఉంది" అని ఆప్ అధికార ప్రతినిధి ప్రియాంకా కక్కర్ పేర్కొన్నారు. తన భాగస్వామ్య పక్షాలను హరియాణా ఎన్నికల్లో కాంగ్రెస్ పట్టించుకోలేదని, వారికి అతివిశ్వాసం మితిమీరడంతోనే చివరకు ఓటమి చవిచూడాల్సి వచ్చిందని ఆరోపించింది.దిల్లీలో పదేళ్లుగా ఒక్క అసెంబ్లీ సీటు గెలవని కాంగ్రెస్‌కు ఇటీవల లోక్‌సభలో మూడు సీట్లు ఇచ్చామని.. అయినప్పటికీ హరియాణా ఎన్నికల్లో మిత్రపక్షాలకు తోడుగా నిలవలేదని ఆప్ విమర్శించింది. హరియాణా ఎన్నికల్లో పొత్తుకోసం ఇండియా కూటమి చేసిన ప్రయత్నాలన్నింటినీ కాంగ్రెస్ తుంగలో తొక్కిందని మండిపడింది.హరియాణాలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీట్ల పంపకాల విషయంలో కాంగ్రెస్-ఆప్‌ల మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో రెండు పార్టీలు స్వతంత్రంగా పోటీ చేసి ఓటమి చవిచూశాయి. మెజార్టీ మార్కుకు కాంగ్రెస్ దూరం కాగా.. ఆప్ అసలు ఖాతా తెరవలేదు. దాంతో హ్యాట్రిక్ విజయాన్ని భాజపా సొంతం చేసుకుంది.

## 2028 డిసెంబర్ వరకు ఉచిత బియ్యం.. కేంద్ర కేబినెట్ నిర్ణయం



దిల్లీ: దేశవ్యాప్తంగా ఆహార భద్రతలో భాగంగా ఉచితంగా బియ్యం/ఆహారధాన్యాలు అందించేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన తోపాటు సంబంధిత పథకాలను కేంద్రం పొడిగించింది. 2028 డిసెంబరు వరకు ఉచిత బియ్యం పంపిణీ పథకాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటి కోసం రూ. 17,082 కోట్లు ఖర్చు చేయనున్నట్లు కేంద్రం తెలిపింది. రాబోయే పండగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది.పీఎంజీకేఏవైతోపాటు పలు కీలక నిర్ణయాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. లోథాల్‌లో 'నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్' అభివృద్ధికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాజస్థాన్, పంజాబ్ సరిహద్దుల్లో రూ.4,406 కోట్లతో 2280 కి.మీ మేర రోడ్ల నిర్మాణానికి అంగీకరించింది.

## దక్షిణ కొరియా సరిహద్దును శాశ్వతంగా మూసేస్తాం: కిమ్ కీలక నిర్ణయం

దిల్లీ: ఉత్తర కొరియా - దక్షిణ కొరియాల మధ్య శత్రుత్వం గురించి ప్రపంచానికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.వచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా ఇరుదేశాల మధ్య వైరం కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ఉత్తర కొరియా ఓ కీలక నిర్ణయం తీసుకుంది. దక్షిణ కొరియా సరిహద్దును శాశ్వతంగా మూసేయనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు స్థానిక మీడియా కథనాలను ప్రచురించింది.దక్షిణ కొరియాతో తమకున్న సియోల్ సరిహద్దును పూర్తిగా మూసివేసేందుకు నిర్ణయించామని.. ఆ దిశగా చర్యలు కొనసాగుతున్నట్లు ఉత్తర కొరియా సైన్యం వెల్లడించింది. అకస్మాత్తుగా సంఘర్షణ తలెత్తకుండా యూఎన్ మిలటరీకి ముందే సమాచారం ఇచ్చామని పేర్కొంది. రెండు కొరియాల మధ్య ఉన్న రోడ్లు, రైల్వే మార్గాలను మూసేస్తున్నట్లు ప్యోగ్యాంగ్ ఓ ప్రకటలో పేర్కొంది. ఈ చర్యను 'ప్రధాన సైనిక చర్య'గా నార్త్ కొరియా అభివర్ణిస్తోంది.

## మరో 60 మంది వైద్యుల మూకుమ్మడి రాజీనామా




కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ లోని కోల్‌కతాకు చెందిన ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో వైద్య విద్యార్థిని హత్యాచారం ఘటన నేపథ్యంలో వైద్యుల రాజీనామాల పర్వం కొనసాగుతోంది.మృతురాలికి న్యాయం జరగాలంటూ జూనియర్ వైద్యులు చేపట్టిన నిరాహార దీక్షకు మద్దతుగా కోల్‌కతాలోని కలకత్తా మెడికల్ కాలేజ్‌కు చెందిన 60 మంది సీనియర్ డాక్టర్లు తమ రాజీనామాలను సమర్పించారు. మంగళవారం ఆర్జీకర్ ఆసుపత్రికి చెందిన 50 మంది సీనియర్ వైద్యులు, బోధనా సిబ్బంది మూకుమ్మడిగా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. వీరంతా రాజీనామా పత్రంపై సంతకాలు చేస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది.కోల్‌కతాలోని ఆర్జీ కర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బాధితురాలికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు కొనసాగించారు. సీఎం మమతా బెనర్జీ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వంతో చర్చలు జరిపారు. తమ డిమాండ్లను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో.. 42 రోజుల పాటు కొనసాగిన నిరసనలు విరమించి గత నెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. అయితే తమ భద్రతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూల చర్యలు లేవని, మృతురాలికి న్యాయం జరగాలంటూ ఏడుగురు జూనియర్ వైద్యులు నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు.

## ఈవీఎంలపై జగన్ వైఖరి స్పష్టం



అమరావతి: ఓట్ల లెక్కింపు సందర్భంగా హర్యానాలో చోటు చేసుకున్న పరిణామాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమౌతోన్నాయి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై కాంగ్రెస్ అభ్యం తరం వ్యక్తం చేసిన తరువాత అందరి దృష్టీ దీని మీదే మళ్లింది.ఎన్నికల్లో మళ్లీ బ్యాలెట్ల వ్యవస్థను ప్రవేశపెట్టాలనే డిమాండ్ ఊపందుకుంటోంది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓడిపోయిన విషయం తెలిసిందే. పోస్టల్ బ్యాలెట్‌లో సునామీ సృష్టించిన ఆ పార్టీ.. ఈవీఎ ంలను తెరిచిన తరువాత కుప్పకూలింది. ఈవీఎం కౌంటింగ్ ఆరంభమైన తరువాత భారతీయ జనతా పార్టీ దూసుకెళ్లింది. భారీ మెజారిటీని సాధించింది.పోస్టల్ బ్యాలెట్ లెక్కింపులో తొలి గంటలోనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 71 నియోజకవర్గాల్లో ఆధిక్యతలో కొనసాగారు. ఆ తరువాత ఫలితాలు తారుమారు అయ్యాయి. బీజేపీ ఒక్క ఉదుటున ఆధిక్యతను సాధించింది. ఈవీఎం లల్లో నిక్షిప్తమైన ఓట్ల లెక్కింపు కొనసాగుతున్న కొద్దీ కాంగ్రెస్ ఆధిక్యత భారీగా తగ్గుతూ వచ్చింది. అప్పటివరకు కనీసం పోటీ ఇవ్వలేని స్థితిలో కనిపించిన బీజేపీ ఒక్కసారిగా ముందుకు దూసుకెళ్లింది. చివరికి- 48 సీట్లతో బీజేపీ హ్యాట్రిక్ కొట్టింది హర్యానాలో. 71 స్థానాల్లో ఆధిక్యతలో కనిపించిన కాంగ్రెస్ 37 నియోజకవర్గాలకే పరిమి తమైంది. ఈ పరిణామాలను కాంగ్రెస్ జీర్ణించుకో లేకపోతోంది. ఈవీఎంల పనితీరు పట్ల అభ్యంతరం వ్యక్తం చేసింది.ఈ పరిణామాలపై వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పందిం చారు. హర్యానా ఎన్నికల ఫలితాలను ఆయన ఏపీతో పోల్చారు. ఏపీ తరహాలోనే ఎగ్జిట్ పోల్స్ అన్నీ కూడా హర్యానాలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అంచనా వేసినప్పటికీ భిన్నమైన ఫలితం వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.దేశంలో మళ్లీ పేపర్ బ్యాలెట్ల ద్వారా ఎన్నికలను నిర్వహించాల్సిన అవసరం ఏర్పడిం దని జగన్ పేర్కొన్నారు. పోలింగ్ సమయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగించడం సమర్థనీయం కాదని చెప్పారు. ఏపీ తరహాలోనే హర్యానా ఎన్నికల ఫలితాలు కూడా వెలువడ్డాయని, అందరి అంచనాలకు తలకిందులు చేశాయని జగన్ వ్యాఖ్యాని ంచారు. భారత్ వంటి అతి పెద్ద దేశంలో ప్రజాస్వా మ్యం అనేది బలంగా నిలబడాల్సిన అవసరం ఉందని, మరింత పరిఢవిల్లేలా చూడాల్సిన బాధ్యత తమపై ఉందని పేర్కొన్నారు. దీనికి ఏకైక మార్గం- ఎన్నికల్లో పేపర్ బ్యాలెట్లను వినియోగించడం ఒక్కటేనని జగన్ స్పష్టం చేశారు. బ్యాలెట్ పేపర్ల వినియోగాన్ని పునరుద్ధరిం చాల్సిన అవసరం ఉందని అన్నారు.అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, స్విట్జర్లాండ్, జర్మనీ, ఫ్రాన్స్, జపాన్, నార్వే, డెన్మార్క్ వంటి అనేక అభివృద్ధి చెందిన దేశాలు పేపర్ బ్యాలెట్లను వినియోగిస్తోన్న విషయాన్ని జగన్ గుర్తు చేశారు. ఆయా దేశాల తరహాలోనే మనం కూడా బ్యాలెట్ల వ్యవస్థను తిరిగి ప్రవేశపెట్టాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.బ్యాలెట్ల వినియో గం ఓటర్ల విశ్వాసాన్ని పెంచుతుందని, దీనికోసం ముందుకు రావాలని వివిధ రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జగన్ తన అధికారిక ఎక్స్ అకౌంట్‌లో ఓ పోస్ట్ పెట్టారు. దీన్ని బీజేపీ, కాంగ్రెస్, డీఎంకే, బీఆర్ఎస్, సమాజ్‌వాది పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ, ఏఐఏడీఎంకే, శివసేన, తృణమూల్ కాంగ్రెస్, బీఎస్పీ, జనతాదళ్ (సెక్యులర్), సీపీఐ, సీపీఎం, ఆర్జేడీ, వంటి అన్ని పార్టీలకూ ట్యాగ్ చేశారు.

# ఎడిటోరియల్

## ఆకాశంలో సగానికి అన్యాయమా!

దేశం మొత్తాన్ని కుదిపేసిన 'నిర్భయ' ఉదంతం తర్వాత నాటి కేంద్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ జేఎస్ వర్మ కమిటీ వైవాహిక బంధంలో జరిగే అత్యాచారం (మారిటల్ రేప్) గురించి ప్రస్తావించి దాన్ని నేరంగా గుర్తించాలని సిఫార్సు చేసినప్పుడు 'మర్యాదస్తులు' నొచ్చుకున్నారు. ఆ చర్య వివాహ బంధాన్ని విచ్ఛిన్నం చేయదా... వారి పిల్లల భవిష్యత్తును అగమ్యగోచరంగా మార్చదా అని చాలామంది ప్రశ్నించారు. ఈ అంశంపై అంతకు చాన్నాళ్ల ముందే వివిధ స్థాయిల్లో చర్చ జరుగుతూనే ఉంది. తాజాగా ఆ విషయమై కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ముందు దాఖలు చేసిన అఫిడవిట్ మళ్లీ దాన్ని ఎజెండాలో తెచ్చింది. దాంపత్య జీవితంలో ఉండే లైంగిక సంబంధం పరస్పర అన్యోన్యత ఆధారంగా ఏర్పడుతుందనీ, దాన్ని కేవలం 'సమ్మతి' అనే పదంలో కుదించటం అసాధ్యమనీ అఫిడవిట్ అంటున్నది. గతంలోని భారత శిక్షాస్మృతి (ఐపీసీ) అయినా, దాని స్థానంలో అమల్లోకొచ్చిన భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) అయినా దాంపత్య జీవితంలో జరిగే అత్యాచారానికి మినహాయింపునిచ్చాయి. అత్యాచారానికి ఎలాంటి శిక్ష విధించాలో ఐపీసీ సెక్షన్ 375 నిర్దేశిస్తూ ఈ నేరానికి పాల్పడే భర్తకు మినహాయింపునిచ్చింది. బీఎన్ఎస్ఎస్‌లో ఈ సెక్షన్ 63గా మారింది. మినహాయింపు కూడా యథాతథంగా కొనసాగింది. భార్య వయస్సు 18 యేళ్లు దాటిన పక్షంలో భర్త జరిపే అత్యాచారానికి మినహాయింపు ఉంటుందని చట్టం చెబుతోంది. ఈ మినహాయింపును రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటిస్తే మొత్తం వివాహ వ్యవస్థపైనే అది తీవ్ర ప్రభావం చూపగలదని కేంద్ర ప్రభుత్వ అఫిడవిట్ హెచ్చరిస్తోంది. చట్టంలో ఉన్న మినహాయింపు అత్యాచారం చేయటానికి భర్తకిచ్చే లైసెన్సు కాదంటూనే ఆ అంశాన్ని చట్టంవైపుగా కాక సామాజిక కోణం నుంచి చూడాలని అభిప్రాయపడింది. సంబంధిత పక్షాలన్నిటితో, రాష్ట్రాలతో చర్చించాక చట్టసభ తీసుకోవాల్సిన నిర్ణయం గనుక న్యాయస్థానం జోక్యం చేసుకోరాదని తెలిపింది. భార్య సమ్మతికి రక్షణ కల్పించేందుకు ఇప్పుడున్న చట్టాల్లో ఏర్పాట్లున్నాయనీ, గృహ హింస చట్టంవంటివి రక్షణగా నిలుస్తాయనీ చెప్పింది. నేరం ఒకటే అయినప్పుడు దాన్ని వేర్వేరు చోట్ల వేర్వేరు రకాలుగా ఎలా పరిగణిస్తారు? హత్య జరిగితే అది చోటుచేసుకున్న ప్రాంతాన్ని బట్టి దాన్ని హత్యాయత్నంగా అనుకోగలమా? పరిచితుడో, అపరిచితుడో మహిళపై అత్యాచారం చేస్తే దానికి శిక్ష ఉన్నప్పుడు... భర్త అదే పనిచేసినప్పుడు మినహాయింపు ఇవ్వటం ఏ రకంగా న్యాయం? 2022లో ఢిల్లీ హైకోర్టులో మారిటల్ రేప్‌పై పిటిషన్ దాఖలైనప్పుడు ఇద్దరు సభ్యుల ధర్మాసనంలో ఒకరు మారిటల్ రేప్‌ను నేరంగా పరిగణించాలని అభిప్రాయపడితే, అది సరికాదని మరో న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అనంతరం కర్ణాటక, గుజరాత్ హైకోర్టులు రెండూ మారిటల్ రేప్‌ను నేరంగా గుర్తించాల్సిందేనని తీర్పులు వెలువరించాయి. మన పౌరులైనా, విదేశీ పౌరులైనా చట్టం ముందు అందరూ సమానులనీ, అందరికీ సమానమైన రక్షణ లభిస్తుందనీ రాజ్యాంగంలోని 14వ అధికరణ చెబుతోంది. భర్త చేసే అత్యాచారం నేరంగా పరిగణించకూడదని మినహాయింపునివ్వటం వివాహ బంధంలోని మహిళకు ఈ అధికరణ వర్తించబోదని చెప్పటం కాదా? కానీ కేంద్రం అలా అనుకోవటం లేదు. ఇది పెళ్లయితే స్త్రీ తన హక్కును కోల్పోతుందని పరోక్షంగా చెప్పటం కాదా? మన దేశంలో వివాహ వ్యవస్థను ఎంతో పవిత్రమైనదిగా పరిగణిస్తారన్న అఫిడవిట్ అభిప్రాయంతో విభేదించనవసరం లేదు. అలాగే వివాహ వ్యవస్థకుండే బహుముఖ పార్శ్వాల్లో భార్యాభర్తల లైంగిక సంబంధం ఒకటి మాత్రమేనని చేసిన వాదననూ తప్పుబట్టనవసరం లేదు. కానీ సామాజిక విశ్వాసాలకూ, రాజ్యాంగ విలువలకూ మధ్య వైరుధ్యం ఏర్పడినప్పుడు ఒక గణతంత్ర రాజ్యం రాజ్యాంగ విలువలకు మాత్రమే ప్రాధాన్యమివ్వాలి. దానికి అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలి. దాదాపు అన్ని సమాజాల్లోనూ భిన్న ఆధిపత్య ధోరణులు అల్లుకుపోయి వుంటాయి. పితృస్వామిక సమాజాల్లో స్త్రీలపై ఆధిపత్యం సాధించటానికి పురుషుడి చేతిలో అత్యాచారం ఒక ఆయుధం. దీన్ని చాలా ముందుగా గుర్తించబట్టే సోవియెట్ యూనియన్ 1926లో మారిటల్ రేప్‌ను నేరంగా పరిగణిస్తూ చట్టం తీసుకొచ్చింది. ఆ తర్వాత 1950లో జెకోస్లొవేకియా, 1969లో పోలెండ్ ఈ మాదిరి చట్టాలు చేశాయి. ఇవన్నీ అప్పటికి సోషలిస్టు రాజ్యాలు. ప్రస్తుతం దాదాపు 150 దేశాలు మారిటల్ రేప్‌ను నేరంగా పరిగణిస్తున్నాయి. భార్య లైంగిక స్వయంప్రతిపత్తిని భర్త అయినా సరే దెబ్బతీయరాదనీ, అది నేరపూరిత చర్య అవుతుందనీ ఈ చట్టాలు భావిస్తున్నాయి. సకల ప్రజాస్వామ్య దేశాలకూ భారత్ తల్లిలాంటిదని చెప్పుకుంటున్న మనం మాత్రం మారిటల్ రేప్ విషయంలో ఇంకా తడబాటు ప్రదర్శించటం సబబేనా? దాంపత్య జీవనంలో భర్తలు సాగించే హింసను మన దగ్గర మహిళలు మౌనంగా భరిస్తున్నారు. భరించ శక్యం కాని స్థితి ఏర్పడినప్పుడు మాత్రమే బయటికొస్తున్నారు. భర్త లైంగిక నేరానికి పాల్పడుతున్నాడని వారిలో అతి కొద్దిమంది మాత్రమే వెల్లడిస్తున్నారు. స్నేహ అనే స్వచ్ఛంద సంస్థ డేటా ప్రకారం ముంబైలోని ధారవిలో ఈ సంస్థ ముందు 3,878 ఫిర్యాదులు దాఖలుకాగా అందులో 52.11 శాతం లైంగిక హింసకు సంబంధించినవే. 19.33 శాతంమంది తమ భర్త తమపై పదే పదే అత్యాచారానికి పాల్పడుతున్నాడని తెలిపారని ఆ సంస్థ అంటున్నది. భార్య అభీష్టాన్ని బేఖాతరు చేయటం నేరమన్న స్పృహ పురుషుడిలో కలగాలంటే మారిటల్ రేప్‌ను నేరంగా పరిగణించటం ఒక్కటే మార్గం. ఇందుకు భిన్నంగా ఆలోచించటం జనాభాలో సగానికి అన్యాయం చేయటమే.

# ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలి



కురబలకోట రాయల్ జర్నలిజం:-ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టప్రకారం నష్ట పరిహారం ఇవ్వాలని రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వాసితులతో కలసి ముదివేడు ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా వి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం ముదివేడు రిజర్వాయర్ నిర్మించాలని తలపెట్టి అనేక అవకతవకలకు పాల్పడి రైతులను ముంచేసిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. సిపిఎం పోరాటం ఫలితంగా ముంపుకు గురయ్యే భూములను, ఇండ్లు గుర్తించడం కోసం ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి, అవార్డు కూడా ప్రకటించిందని గుర్తుచేశారు. దాదాపు 780ఎకరాల భూములకు 108 కోట్ల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ప్రకటించినా అమలుకు నోచుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. కురబలకోట, బి.కొత్తకోట మండలాల పరిధిలోని ఐదు గ్రామాలు పూర్తిగా మునిగిపోతున్నాయని ఒక్క రూపాయి నష్టపరిహారం ఇవ్వలేదని, భూముల్లో మట్టిని తవ్వేసిన కారణంగా వ్యవసాయానికి పనికిరాకుండా పోయాయని, రిజర్వాయర్ నిర్మాణ సంస్థ రైతులకు లీజు చెల్లిస్తామని చెప్పి మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ముదివేడు రిజర్వాయిర్ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని, భూములు, ఇండ్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి 5 సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం 25 లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. డీకేటి భూములకు పరిహారం ఇవ్యాలని, భూమిలేని వ్యవసాయ కూలీలకు 5లక్షల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని, ముదివేడు రిజర్వాయర్ నిర్వాశితులకు న్యాయం చేయని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ శ్రీధర్ కు వినతిపత్రం అందచేశారు. సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు ఎ. రామాంజులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామచంద్ర, ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితుల సంఘం నాయకులు బాలకృష్ణా రెడ్డి, శ్రీనివాసులు, ముక్తుమ్ బాషా, ప్రభాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, మాధవరెడ్డి, రెడ్డెప్పరెడ్డి పాల్గొన్నారు.

# దండగమారి పాలనలో...పండుగ పూట కూడా పస్తులు..! కూటమి సర్కారుపై మజ్జిగ పాల్ రెడ్డి ఫైర్

- *అబద్దాల పునాదులపై రాజకీయం చేసే కూటమి ప్రభుత్వానికి కర్రు కాల్చి వాలంటీర్లు వాతపెట్టే పరిస్థితి వచ్చింది.*
- *చౌక దుకాణాలకు రైస్ కూడా సప్లై చేయలేని పరిస్థితి కూటమిది.*
- *సంబేపల్లి మండలంలో పట్టుమని పది రోజులు కూడా చౌక దుకాణాలు తెరవలేని పరిస్థితి.*
- *ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్లిన ఫలించని వ్యవహారం*
- *కరువు కాలంలో .....పండగ పూట పస్తులు ఉండాల్సిన గ్రామీణులు*




రాయల్ జర్నలిజం, అన్నమ య్య జిల్లా సంబేపల్లి అక్టోబర్ 9:-కూటమి ప్రభు త్వం,వాలేంట్రీలను, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శి స్తున్న కూటమి ప్రభుత్వంపై వైయ స్సార్సీపి అన్నమయ్య జిల్లా యువ నాయకుడు మజ్జిగ పాల్ రెడ్డి ధ్వజ మెత్తారు. ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కూటమి సర్కార్‌కు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది కనిపించడం లేదా..? అని మజ్జిగ పాల్ రెడ్డి నిలదీశారు. ఈ మేరకు పత్రిక మూలంగా స్పందించారు. దండగమారి పాలనలో పండుగ పూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని మజ్జిగ పాల్ రెడ్డి పేర్కొన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఐదారు నెలలుగా జీతాల్లేవ్ అని తెలిపారు. పంచాయతీ వర్కర్స్, వాలంటీర్స్, మున్సిపాలిటీ కార్మికులు, ఆసుపత్రి సిబ్బంది, హాస్టల్ వర్కర్స్, గెస్ట్ లెక్చరర్స్.. ఇలా ప్రతీ శాఖలో వేతనాల్లేక చిరుద్యోగులు విలవిలలాడిపోతున్నారని మజ్జిగ పాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చిరుద్యోగులు కుటుంబాలను నెట్టుకురావడానికి అప్పులు చేసి నానా తిప్పలు పడుతున్నారని మజ్జిగ పాల్ రెడ్డితెలిపారు. ఒకటో తారీఖునే జీతాలు ఇస్తామని పలికిన ప్రగల్భాలు ఎటు బాయె..? దసరా దగ్గరికి వచ్చింది..సరుకులు కొనడానికి చేతిలో నయాపైసా లేదు..! నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో డితే బతుకు బండి నడిచేదెట్లా..? 4నెలల్లో తెచ్చిన వేల కోట్లు అప్పులు ఎక్కడికి పోయినయ్..? చిరుద్యోగులు.. చిన్నజీతాల కార్మి కుల అవస్థలను పట్టించుకోండి..వెంటనే వేతనాలు చెల్లించండి.చౌక దుకాణాలకు రైస్ కూడా సప్లై చేయలేని పరిస్థితి కూటమిది.సంబేపల్లి మండలంలో పట్టుమని పది రోజులు కూడా చౌక దుకాణాలు తెరవలేని పరిస్థితి. ఎమ్మార్వో గారి దృష్టికి తీసుకువెళ్లిన ఫలించని వ్యవహారం అని కూటమిసర్కార్‌ను మజ్జిగ పాల్ రెడ్డి డిమాండ్ చేశారు.

# శారీరక దృఢత్వానికి జిమ్ ఎంతో అవసరం

## వైసీపీ మండల యూత్ కన్వీనర్ వావిళ్ళ శ్రీనివాసులు రెడ్డి



సిద్ధవటం రాయల్ జర్నలిజం అక్టోబర్, 9: సిద్ధవటం మండలం కడప చెన్నై రహదారి మాధవరం గ్రామ సమీపాన ప్రతి మనిషికి శారీరక దృఢత్వానికి ఆరోగ్యపరంగా ఉండేందుకు జిమ్ ఏర్పాటు చేశామని వైసీపీ మండల యూత్ కన్వీనర్ వావిళ్ళ శ్రీనివాసులు రెడ్డి బుధవారం తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిమ్ కోచింగ్ తీసుకునేందుకు విద్యార్థులు విద్యార్థినిలు జిల్లా కేంద్రం కు పోతున్న విషయాన్ని గమనించి మన మండల పరిధిలో నూతనంగా జిమ్ ఏర్పాటు చేశామని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు విద్యార్థులు వివిధ ఉద్యోగరీత్యా అర్హులు కావడానికి శారీరిక దృఢత్వానికి జిమ్ ఎక్ససైజ్ ఎంతో అవసరమని సిద్ధవటం ఒంటిమిట్ట నందలూరు మండలాలు చెందిన యువతీ యువకులు మరియు ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడేవారు అవకాశం చేసుకోవాలని ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి 10 వరకు అందుబాటులో ఉంటుందని రాత్రి వేళలో సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు విద్యార్థులు ఆయనను ఘనంగా సత్కరించారు

# ఉచిత కంటి వైద్య శిబిరముకు అనూహ్య స్పందన



రాయల్ జర్నలిజం, (వాల్మీకిపురం), 9 అక్టోబర్:వాల్మీకిపురం మండలం చింతపర్తి కి చెందిన శ్రీ అవ్వగారి వెంకట్రమణారెడ్డి గారి ధర్మపత్ని అవ్వగారి క్రిష్ణమ్మగారి 5వ సం? వర్ధంతి సందర్భముగా బుధవారము చింతపర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు గ్రామ పంచాయతి సర్పంచ్ ఎ. మహిత శేషాద్రిరెడ్డి గారి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి, తిరుపతి (అరవింద్ హాస్పిటల్ మధురై వారి శాఖ) అన్నమయ్య జిల్లా అంధత్వ నివారణశాఖ వారి సహకారం ఉచిత కంటి వైద్య శిబిరము నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తంగా 156 మంది ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్నవాళ్ళకి కళ్లద్దాలు కూడా పంపిణీ చేసారు. ఇదేరోజు రోజు ఉచిత కంటి శస్త్ర చికిత్సకి ఎంపికైన 46 మందిని తిరుపతి అరవింద్ ఆసుపత్రికి తీసుకొని వెల్లెదురు. ఈ కార్యక్రమం లో అవ్వగారి వెంకటరమణ, సర్పంచ్ మహితా శేషాద్రి రెడ్డి, ద్వారకానాధ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, శంకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గోపి, షఫీ, రామకృష్ణ పాల్గొన్నారు.

# ప్రత్యేక కౌంటర్ల కు చర్యలు: జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్




రాయల్ జర్నలిజం, రాయచోటి, అక్టోబర్ 08: అన్నమయ్య జిల్లాలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి తద్వారా జిల్లా జిల్లా ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పేర్కొన్నారు. .మంగళవారం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి నిత్యవసర వస్తువుల ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు పండుగ సీజన్లో ప్రజలందరికీ వంటనూనెలు, టమాట, తదితర నిత్యవసర వస్తువుల ధరలు అందుబాటులో ఉండాలని, జిల్లాలోని వ్యాపా రస్తులు అందరూ దీనికి సహక రించాలన్నారు. తక్కువ ధరలలో నిత్యావసర వస్తువులను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని దీనికి సంబంధించిన చర్యలను వెంటనే తీసుకోవాలని జిల్లా పౌరసరఫరాల శాఖ, మార్కెటింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. తూనికలు కొలతల అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలోని వర్తకుల వద్ద ఉన్న మొత్తం స్టాక్ ను పర్యవేక్షించాలని, పరిమితులు దాటి స్టాక్ ఉన్నట్లయితే సంబంధిత వర్తకుల మీద చర్యలు తీసుకోవా లని ఆయన ఆదేశించా రు. అనంతరం జిల్లాలో ఏర్పాటు చేయనున్న ప్రత్యేక కౌంటర్లలో వంటనూనె, తదితర నిత్యవసర వస్తువుల ధరలను కమిటీ నిర్ణయించింది. ప్రియ గోల్డ్ వంటనూనె మార్కెట్ ధర 128 రూపాయలు ఉండగా ప్రత్యేక కౌంటర్లలో 122 రూపాయలు, ఫ్రీడం సన్ఫ్లవర్ నూనె మార్కెట్ ధర 140 రూపాయలు ఉండగా ప్రత్యేక కౌంటర్లలో 133 రూపాయలు, ఎవరీ డే గోల్డ్ నూనె ధర మార్కెట్లో 137 రూపాయలు ఉంటే ప్రత్యేక కౌంటర్లలో 130 రూపాయలు ఉంటుందని తెలిపారు. టమాటా ధరను 50 రూపాయలుగా నిర్ణయించారు. ఈసమావేశంలో పౌరసరఫరాల డిఎం శివరాం, ఏడి మార్కెటింగ్ త్యాగరాజు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రఘురాం, కొలతలు తూనికల శాఖ అధికారి, జిల్లాలోని ప్రముఖ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఆధార్ శిబిరం

రాయల్ జర్నలిజం లక్కిరెడ్డిపల్లె అక్టోబర్9: జాతీయ తపాలా వారోత్సవం సందర్భంగా 10/10/2024 ఉ 7గం నుండి సాయంత్రం 5 గం వరకు జిల్లా %వ్రా% రాజేష్ ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లి బస్టాండ్ నందు ప్రత్యేక ఆధార్ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు లక్కిరెడ్డిపల్లి సబ్ పోస్ట్ మాస్టర్ శ్రీరాములు తెలిపారు ఈ ప్రత్యేక శిబిరంలో ఆధార్అప్డేట్,ఫోన్ నెంబర్ లింక్ చేయుట,సంబంధిత ధ్రువపత్రాల ఆధారముగా,చిరునామా,పేరు పుట్టిన తేదీ,మార్పు చేయబడును అన్నారు, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# కరెంటు తీగలు తగిలే విధంగా వేలాడుతున్న పట్టించుకోని విద్యుత్ అధికారులు



లక్కిరెడ్డిపల్లి రాయల్ జర్నలిజం అక్టోబర్, 9: లక్కిరెడ్డిపల్లి దిన్నెపాడు గ్రామంలో రాచపల్లిలో కరెంటు తీగలు కింద వేలాడుతున్న, పట్టించుకోకుండా నాకు సంబంధం లేదు, తప్పించుకొని తిరుగుతున్న సచివాలయం సిబ్బంది నరసింహులు, గ్రామంలో ఉన్న ప్రజలు గత మూడు నెలల నుంచి చెబుతున్న కరెంటు తీగలను అతుకులు జాయింట్లు, ఎక్కువ ఉన్నాయి చెప్తూ ఉంటే, పట్టీ పట్టనట్టు తిరుగుతున్న విద్యుత్ అధికారులు, లైన్ మాన్ లు తక్షణమే స్పందించి కరెంటు తీగలను జాయింట్లు తీసేసి అతుకులు ఎక్కువ లేకుండా కిందపడిన కరెంటు తీగలను పైకి లాగే ప్రజలకు, లారీలకు, వచ్చి పోవే పోయే వాటికి ఇబ్బంది లేకుండా సరి చేయాలని గ్రామంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు సంజీవరాజు ఆధ్వర్యంలో సమస్య వెంటనే స్పందించి అధికారులు మరమ్మతులు చేయాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జయ రామరాజు, పేరయ్య, రఘురాం రాజు, విష్ణువర్ధన్ రాజు, సుధాకర్ రాజు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# రాజంపేట పార్లమెంటరీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా పిల్లిండ్ల మహేష్



రామపురం రాయల్ జర్నలిజం ద్వి భాషా దినపత్రిక అక్టోబర్, 9: రామపురం మండల కేంద్రంలో సరస్వతి పల్లి హరిజనవాడ చెందిన పిల్లిండ్ల మహేష్ తెలుగుదేశం పార్టీ కోసం కృషిచేసి ఎన్నికల సమయంలో కష్టపడిన దానికి పెద్దలు నారా చంద్రబాబు నాయుడు,అలాగే అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రాజు , రాష్ట్ర మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి , మేనల్లుడు మౌర్య రెడ్డి, రాహుల్ రెడ్డి, రామాపురం మండల నాయకులకు ఎస్సీ సెల్ లో ప్రధాన కార్యదర్శిగా నాకు సహకరించిన పెద్దలకు కృతజ్ఞత తెలియజేసుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో సరస్వతి పల్లి హరిజనవాడ కార్యకర్తలు, అన్నమయ్య జిల్లా ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షులు మద్దిరేవుల రామాంజనేయులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో సమాచార హక్కు చట్టం ఖూనీ ...

- ఏ సమాచారం అడిగిన నిరాకరిస్తున్న అధికారులు
- సహచర చట్టాన్ని ఖూనీ చేస్తున్న అధికారులపై చర్యలు శూన్యం
- అర్జీదారులకు వేధింపులకు గురి చేస్తున్న అధికారులు
- అక్రమాలపై ప్రశ్నిస్తే సమాచారం ఎందుకు ఇవ్వాలంటూన్నా ప్రబుద్ధులు...
- అరకొర సమాచారంతో సరిపెట్టుకుంటున్న అధికారులు

రాయల్ జర్నలిజం, అన్నమయ్య జిల్లా, అక్టోబర్ 9:- సామాన్యుడి చేతిలో ఆయుధం, కొందరు అవినీతి అధికారుల మెడలు వంచే బ్రహ్మాస్త్రం, ఎంత పెద్ద అవినీతి కుంభకోణాలు జరిగిన ఈ ఒక్క అస్త్రంతో ఆ కుంభకోణాల జాతకాలను వెలుగులోకి తెచ్చే ఏకైక వజ్రాయుధం.సమాచార హక్కు చట్టం కొందరు అవినీతి అధికారుల్లో పెరిగిపోతున్న అత్యాశ అవినీతి కుంభకోణాల రూపంలో విచ్చలవిడిగా నోట్లో కట్టలు సంపాదించే కొందరు రాజకీయ నాయకులు ఆగడాలని అరికట్టడానికి సామాన్య ప్రజల చేతిలో అంకుశంల పనిచేసే సమాచార హక్కు చట్టం ఎన్నో విశేషణలు మరెన్నో చర్చల మధ్య 2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమాచార హక్కు చట్టంపై నేడు ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతుంది. ఎంతోమంది మేధావులు సమాచార హక్కు చట్టం విశిష్టతను సామాన్య ప్రజానీకానికి తెలియజేయడానికి తమ వంతు ప్రయత్నాలు సాగిస్తున్న కొందరు అవినీతి అధికారులు మాత్రం సమాచార హక్కు చట్టంతో మమ్మల్ని ప్రశ్నిస్తారా...? అన్న భావంతో ఆ చట్ట విశిష్టతను మసకబార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరైనా వ్యక్తి తనకు ఏదైనా సమాచారం అవసరమై సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారాన్ని కోరితే కొందరు అధికారులు తమ వద్ద సమాచారం లేదంటూ నిక్కచ్చిగా చెప్పేస్తున్నారు. ఎవరు సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం కోరిన ఖచ్చితంగా సమాచారం సంబంధిత వ్యక్తికి ఇవ్వాల్సి ఉంటుంది. కానీ కొందరు అధికారులు మాత్రం దాటవేత ధోరణి ప్రదర్శిస్తూ సమాచారం ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. కొందరు అధికారులు అయితే సమాచారం కోరిన వ్యక్తిని హీనంగా చూస్తూ నీకెందుకు ఇవ్వాలి సమాచారం...? అనే ధోరణి ప్రదర్శిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈమధ్య అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని హౌసింగ్ సెక్షన్ కార్యాలయం కు సంబంధించి అధికారులను ఓ వ్యక్తి సమాచారం కోరగా నిబంధనలు ప్రకారం గడువు మిగిసిన అనంతరం వద్ద మీరు కోరిన సమాచారం లేదు అని చెప్పేయడం వీరి అవినీతిపై అనుమానం కలిగిస్తుంది. జిల్లా కార్యాలయాల్లోనే ఈ విధంగా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తే ఇక ఇతర కార్యాలయాల పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అయితే సదరు వ్యక్తిని బెదిరించి ఎస్టీ ఎస్సీ కేసులు పెడతాం అని బెదిరించడం ఆనవాయితీ అయిపోయింది.... అయితే సుమారు ఐదు ఆరు సంవత్సరాలు ఇండియన్ పోస్టల్ ఆర్డర్ ఐ పి ఓ లు దొరకలేదు అంటేనే అధికారుల తీరు సమాచార హక్కు చట్టంపై ఉన్న ఆసక్తి అర్థమవుతుంది. కాగా గత కొన్ని నెలల గా తపాలా కార్యాలయంలో ఇండియన్ పోస్టల్ ఆర్డర్ ఐఓపీలు అందుబాటులో ఉన్న అధికారులు సమాచారం ఇవ్వడానికి నిరాకరిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం కోరితే అక్కడ సిబ్బంది మనం కోరిన సమాచారాన్ని పరిశీలించి సంబంధిత శాఖ వద్దకు వెళ్లి వారిని అడిగి వారు తీసుకోమంటేనే అర్జీ పత్రం తీసుకుంటాం లేదంటే వెళ్లిపోండి అంటూ కరాకండిగా చెబుతున్నట్లు కొందరు ప్రజలు అంటున్నారు. కాగా సమాచారం ఇవ్వడానికి అధికారులకు ఎందుకంత అహిష్టము అర్థంకాని ప్రశ్నలా తయారైన వ్యవహారం. కొందరు అధికారులు మాత్రం అర్జీ పత్రాలు తీసుకుని నెలలు గడుస్తున్న సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం. సంబంధిత అధికారులకు సమాచార హక్కు చట్టంపై వారికున్న నిబద్ధత తేట తెల్లమవుతుంది. సమాచార హక్కు చట్టంతో తమ బండారం ఎక్కడ బయట పడుతుందో అన్న ఉద్దేశంతో కొందరు గుత్తేదారుల అధికారులతో కుమ్మక్కై సమాచారం ఇవ్వడానికి సదర అధికారులు నిరాకరిస్తున్నట్టు తెలుస్తుంది. ప్రతి ఒక్కరికి సమాచారం ఇవ్వాలి అనే నిబంధన ఉంది. ఒకవేళ సమాచారం ఇవ్వకపోతే సమాచార హక్కు చట్టం మార్గ నిర్దేశాలు కచ్చితంగా రూపొందించబడ్డాయి. కానీ ఇప్పటివరకు ఎక్కడా సమాచారం ఇవ్వకుండా ఆ మార్గం దేశాల ప్రకారం శిక్షకు గురైన ఒక అధికారి లేదు అంటేనే సమాచార హక్కు చట్టాన్ని అధికారులు ఏరకంగా భావిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.

**తప్పని పరిస్థితుల్లో పొంతనలేని సమాధానాలు**

కాగా ఎవరైనా వ్యక్తి తమకి అవసరమైన సమాచారం నిమిత్తం సంబంధిత శాఖ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం నిబంధనల ప్రకారం సమాచారం కోరితే గడువు ముగిసిన తర్వాత తప్పదని భావించిన సదరు అధికారి ప్రశ్న ఒకటైతే సమాధానం మరొకటి అనే విధంగా 19ని సమాధానాలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు సమాచార హక్కు చట్టం విశిష్టతను మసకబార్చే ఇలాంటి కొందరు అధికారులపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంత ఉంది. మరో ఘటనలో ఓ వ్యక్తి రామాపురం మండలం నల్లగుట్ట పల్లి గ్రామం పరిధిలో ప్రభుత్వ భూములు వాగులు వంకలు ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన భూ వివరములు వాటికి సంబంధించిన సబ్ డివిజన్ స్కెచ్ లు రామాపురం మండల తాసిల్దార్ గారికి ఆగస్టు 17న సమాచార హక్కు చట్ట ప్రకారం ఒక వ్యక్తి కోరడమైనది. సదరు విషయంపై సమాచారం ఇవ్వకపోవడంతో 593 సర్వే నెంబర్లు గత 50 సంవత్సరాల నుంచి రామాపురం మండలం నెలకొల్పక ముందు పాత రామాపురం అనే గ్రామం ఉండేది. అదే భూభాగంలో ప్రస్తుతం పోలీస్ క్వార్టర్స్ కు స్థలం కేటాయించారు అని చెప్పి లోపల నివాసం ఉంటున్న నివాసితులకు దారి లేకుండా సంబంధిత అధికారులు దౌర్జన్యంగా ఫినిషింగ్ వేస్తున్నట్టు సమాచారం. స్థానికంగా నివాసం ఉంటున్న వారిని కాదని రాజకీయ ప్రోద్బలంతో ప్రభుత్వ కార్యాలయాలకు కాకుండా క్వార్టర్స్ కు కేటాయించడం అంతర్యం ఏమిటి అని స్థానికులు చర్చించుకుంటున్నారు. సమాచారం అడిగిన వ్యక్తికి ఎక్కడ నిజం చెప్పాల్సి వస్తుందో అని జడ్చుకున్న సదరు అధికారులు అర్జీ పత్రాన్ని పదిసార్లు పరిశీలించి చిన్న లొసుగు పట్టుకొని మొత్తం సమాచారం ఇవ్వకుండా దాటవేయడం విస్మయం కలిగిస్తుంది. ఇక్కడ ఇలాంటి అనగదొక్కే ధోరణులు సహజంగా మారిపోయాయి. సమాచార హక్కు చట్టాన్ని మరింత పటిష్టంగా మార్చి సామాన్య ప్రజలకు కోరిన వెంటనే సమాధానం అందే విధంగా అధికారులు ప్రయత్నించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని రామాపురం మండలం నల్లగుట్ట పల్లి ప్రజానీకం కోరుచున్నారు.

**సమాచార హక్కు చట్టానికి చెదలు పట్టిస్తున్నారు**

సమాచారం కోరిన వ్యక్తులకు సమాచారం ఇవ్వటానికి పిఐవోలు ససేమిరా అంటున్నారు. నేను బిసి సామాజిక వర్గకార్యకర్తగా పనిచేస్తున్నాను.వ్యవస్థ చట్టాల మీద నాకు అవగాహన ఉంది. రామాపురం మండలం నలుగుట్టపల్లి సంబంధించి ప్రభుత్వ భూములు గ్రామ కంఠాలు,వాగులు, వంకలు కుంటలు, అనేకమైన టువంటివి కబ్జా కోరల్లో చిక్కుకున్నాయని సమాచారం. అలాంటిది నాకే సమాచారం ఇవ్వడానికి అధికారులు నిరాకరిస్తున్నారు. ఇక సామాన్యుడు పరిస్థితి ఏమిటి...? అధికారులు ఎప్పుడైనా తమ ప్రజలకు సేవకులమని గుర్తించాలి. ఎవరైనా వ్యక్తులు సమాచార హక్కు చట్ట ప్రకారం సమాచారం కొరితే ఆ సమాచారం వల్ల ఏ అధికారి జవాబు దారి అవుతాడు. ఆక్రమణదారులను కాపాడటం కొరకు వారి నుండి తాయిలాలు పొంది దరఖాస్తుదారుడికి మొండిచేయి చూపిస్తున్నారు. ఇలా వ్యవహరిస్తున్న సంబంధిత శాఖల పిఐఓ లపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. చాలా కార్యాలయాల్లో వ్యవస్థ ఏ రకంగా మారిందంటే సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోరిన వ్యక్తులు వారు కోరిన సమాచారం సంబంధిత అధికారులకు చేరవేసి మా వల్ల మీకు లాభం కలుగుతుంది. అలాగే మీ వల్ల మాకు లాభం కావాలి అనే అవగాహనలో అధికారులు పనిచేస్తున్నారు. మరికొన్ని కార్యాలయాల్లో ఇంకో అడుగు ముందుకేసి పిఐఓ లు సమాచార హక్కు చట్టం ద్వారా కాకుండా ముడుపులు నజారా చూపిస్తే తక్షణ సమాచారం ఇస్తున్నారు. ఈ వ్యవస్థ మారాలి సమాచార హక్కు చట్టం పటిష్టంగా అమలయ్యే ల చూడాల్సిన



బాధ్యత ఇటు ప్రభుత్వం అటు ఉన్నతాధికారులు మరియు ప్రజాప్రతినిధులపై ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమాచారం ఇస్తారో.... సమాచార హక్కు చట్టానికి తూట్లు పొడుస్తారో వేచి చూద్దాం. సమాచార హక్కు చట్టాన్ని గౌరవిద్దాం. ........**సమాచార హక్కు చట్టానికి జీవం పోద్దాం.**

## ప్రభుత్వ కార్యక్రమాలను రైతులు వినియోగించుకోవాలి



రాయల్ జర్నలిజం ( కాకుమాను) ప్రభుత్వం నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలను రైతులు వినియోగించుకోవాలని ఏడీఏ రామకోటేశ్వరి అన్నారు. మండల పరిధిలోని కె బి పాలెం , చిన్నలింగాయపాలెం గ్రామాలలో బుధవారం పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమంలో పొన్నూరు ఏ డి ఏ రామకోటేశ్వరి మాట్లాడుతూ జీవ శిలీంద్ర నాశిని సూడో మోనాస్, ట్రైకోడెర్మా విరిడి వాడకం గురంచి రైతులకు తెలియ చేశారు.మండల వ్యవసాయాధికారి కే కిరణ్మయి మాట్లాడుతూ వరి పొలం లో అక్కడక్కడ ఆకు చుట్టు పూరుగు ఉందని గమనించి క్లోరిఫైరిఫాస్ 2 మిల్లిలీటర్లు లీటరు నీటికి లేదా ఇమిడాక్లొఫిడ్ 1 మిల్లీలీటరు లీటరు నీటికి కలిపి మొత్తం 200 లీటర్లు ద్రావణం ఒక ఎకరానికి పిచికారి చేయాలని రైతులకు తెలియ చేసారు. యూరియా అవసరం అయినా రైతులకు మండల వ్యవసాయ అధికారి గారు సొసైటీ ల ద్వారా అందజేస్తామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఏఈఓ శుభ నారాయణ, వి ఏ ఏ మేఘన సంధ్య , ఎం పి ఇ ఓ శివ ప్రసాద్ కేబి పాలెం సర్పంచ్ పెద్ది లక్ష్మి ,రవి మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కొత్తపల్లి శ్రీను, బండ్ల భాను ప్రసాద్ ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నంకి ఘనంగా సన్మానించిన గాజుల ఖాదర్బాషా



రాయల్ జర్నలిజం కుప్పం అక్టోబర్ 9:ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కుప్పం ముద్దుబిడ్డ మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు యొక్క ఆశీస్సులతో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ గా నియమింపబడ్డ గౌరవనీయులైన మునిరత్నం గారికి కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్బాషా ఘనంగా సత్కరించారు 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితం కలిగిన నాయకుడు మచ్చలేని నాయకుడు మునిరత్నం గారని గాజుల ఖాదర్ బాషా కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మరియు సమన్వయ కమిటీ చైర్మన్ గౌరవనీయులైన డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి . కార్యకర్తల సంక్షేమ విభాగం కన్వీనర్ డాక్టర్ సురేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశానికి హాజరైన మేడా



రాయల్ జర్నలిజం (ఒంటిమిట్ట ) అక్టోబర్ 9: కడప జిల్లా ఒంటిమిట్ట మండల పరిధిలోని చింతరాజు పల్లి గ్రామపంచాయతీ నందలి సర్పంచ్ ప్రతినిధి బొడ్డే వెంకటరమణ నూతన గృహప్రవేశానికి రాజంపేట మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి బుధవారం హాజరయ్యారు. బొడ్డే వెంకటరమణ గృహంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. అక్కడికి విచ్చేసిన గ్రామస్తుల యోగి క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఒంటిమిట్ట మండల పరిధిలోని టిడిపి నేతలు నూతన గృహప్రవేశానికి హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వారు ఇచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ, టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, సిద్ధవటం మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ రాసాల నరసింహనాయుడు ( పుల్లారెడ్డి, గజ్జల శ్రీనివాసరెడ్డి, అజమతుల్లా, సుబ్బారెడ్డి, కట్టా నారాయణ, సి సుబ్బారెడ్డి, మండల పరిధిలోని టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరులో వైభవంగా శ్రీ సరస్వతి దేవి అలంకారం

**కనుల పండుగ బిందె సేవ. అమ్మవారు నవదుర్గల అలంకారంతో పురవీధుల్లో ఊరేగింపు**







చెన్నూరు, అక్టోబర్,9, మండల కేంద్రమైన చెన్నూరు లో బుధవారం ఏడవ రోజు శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకారంతో కొలువుదీరారు. అలాగే వాసవి కనుక పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయం ఆవరణంలో ఉదయం 8.9.10. తరగతుల విద్యార్థులకు ఆలయ కమిటీ క్విజ్ పోటీలు నిర్వహించారు. సాయంత్రం పెన్నా నది ఒడ్డున వెలసిన శివాలయం దగ్గరనుంచి శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయం వరకు బిందెసేవ కార్యక్రమంలో భాగంగా భాజా భజంత్రీలతో అమ్మవారు నవదుర్గల అలంకారంతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు భక్తులు పాల్గొన్నారు. ఊరేగింపుగా తీసుకువచ్చిన అమ్మవారి నవదుర్గల ప్రతిమలను శ్రీ సరస్వతి దేవి అలంకారం ఎదుట ఉంచారు. రాత్రి అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించే భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారికి బిందెసేవ మూల నక్షత్రం ఆలయ కమిటీ నిర్వాహకులు ఆర్యవైశ్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు. రాత్రి అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునే భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

## ప్రత్యేక కౌంటర్లకు చర్యలు

**జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్**



రాయల జర్నలిజం, రాయచోటి, అక్టోబర్ 08: అన్నమయ్య జిల్లాలో పండగ సీజన్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి తద్వారా జిల్లా ప్రజలకు నిత్యవసర సరుకులు అందుబాటులో కితీసుకొరావా లని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. .మంగళవారం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి నిత్యవసర వస్తువుల ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పండుగ సీజన్లో ప్రజలందరికీ వంటనూనెలు, టమాట, తదితర నిత్యవసర వస్తువుల ధరలు అందుబాటులో ఉండాలని, జిల్లాలోని వ్యాపా రస్తులు అందరూ దీనికి సహక రించాలన్నారు. తక్కువ ధరలలో నిత్యావసర వస్తువులను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని దీనికి సంబంధించిన చర్యలను వెంటనే తీసుకోవాలని జిల్లా పౌరసరఫరాల శాఖ, మార్కెటింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. తూనికలు కొలతల అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలోని వర్తకుల వద్ద ఉన్న మొత్తం స్టాక్ ను పర్యవేక్షించాలని, పరిమితులు దాటి స్టాక్ ఉన్నట్లయితే సంబంధిత వర్తకుల మీద చర్యలు తీసుకోవా లని ఆయన ఆదేశించా రు. అనంతరం జిల్లాలో ఏర్పాటు చేయనున్న ప్రత్యేక కౌంటర్లలో వంటనూనె, తదితర నిత్యవసర వస్తువుల ధరలను కమిటీ నిర్ణయించింది. ప్రియ గోల్డ్ వంటనూనె మార్కెట్ ధర 128 రూపాయలు ఉండగా ప్రత్యేక కౌంటర్లలో 122 రూపాయలు, ఫ్రీడం సన్ఫ్లవర్ నూనె మార్కెట్ ధర 140 రూపాయలు ఉండగా ప్రత్యేక కౌంటర్లలో 133 రూపాయలు, ఎవరీ డే గోల్డ్ నూనె ధర మార్కెట్లో 137 రూపాయలు ఉంటే ప్రత్యేక కౌంటర్లలో 130 రూపాయలు ఉంటుందని తెలిపారు. టమాటా ధరను 50 రూపాయలుగా నిర్ణయించారు. ఈసమా వేశంలో పౌరసరఫరాల డిఎం శివరాం, ఏడి మార్కెటింగ్ త్యాగ రాజు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రఘురాం, కొలతలు తూనికల శాఖ అధికారి, జిల్లాలోని ప్రముఖ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మూడుపువ్వులు, ఆరు కాయలుగా రేషన్ బియ్యం దందా

- పండగ పూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి.
- గతంలో 1 నుంచి 20వ తారీకు వరకు పనిచేస్తున్న దుకాణాలు
- ప్రభుత్వాలు మారడంతో గగ్గోలు పెడుతున్న గ్రామీణులు
- వాలంటీర్లు పునరుద్ధరించాలని వేడుకలు....
- రేషన్ దొడ్డిదారిన వెళ్లడానికి రాజకీయ ఒత్తిల్లె కారణమా...?



రాయల్ జర్నలిజం సంబేపల్లి అక్టోబర్ 9బీ-రాయచోటి డివిజన్లో ముఖ్యంగా సంబేపల్లి మండలంలో అక్రమ రేషన్ బియ్యం దందా జోరుగా కొనసాగుతుంది. పట్టుమని పది రోజులు కూడా దుకాణాలు పనిచేయడం లేదు.ఆరోగ్య శ్రీ, ఇతర ప్రభుత్వ పథకాలు వస్తాయని అనర్హులైన వారు కూడా తెల్లరేషన్ కార్డులు తీసుకున్నారు. తెల్లరేషన్ కార్డుదారులందరికి ప్రభుత్వం ఉచితంగా బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్నది. ఈ బియ్యాన్ని పేదలు సద్వినియోగం చేసుకుంటుండగా, ఆర్థికంగా ఉన్నవారు మాత్రం దుర్వినియోగం చేస్తున్నారు.డబ్బులకు కక్కుర్తిపడి తీసుకున్న బియ్యాన్ని రేషన్ ముఠాలకు అప్పగిస్తున్నారు.రేషన్ మాఫియా ముఠాలు కొంతమందిని జీతాలకు నియమించుకుని ఇంటింటికి వెళ్లి రేషన్ బియ్యంను కేజీకి రూ.10ల చొప్పున లబ్దిదారుల నుంచి సేకరిస్తున్నారు. సేకరించిన బియ్యాన్ని రాయచోటి ప్రాంతానికి దగ్గరగా ఉన్న తమిళనాడు కర్ణాటక పొరుగు రాష్ట్రాలకు తరలిస్తున్నారు.రీ-సైక్లింగ్, పాలిషింగ్ చేసి అధిక ధరలకు కేజీ రూ.60 నుంచి 90 వరకు విక్రయిస్తున్నారు. అన్నమయ్య జిల్లాలో చాలా తక్కువ వర్షపాతం నమోదు కావడంతో కరువు సంభవించింది. పల్లెల్లో ఆహార కొరత ఏర్పడే పరిస్థితి ఉంది. పండగ పూట కూడా రేషన్ బియ్యం దొడ్డిదారిన తరలిస్తుండడంతో పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది గత ప్రభుత్వంలో ఒకటో తారీకు నుంచి 20వ తారీకు వరకు అందుబాటులో ఉన్న రేషన్ దుకాణాలు ప్రస్తుతం వారం లోపలే ముగిస్తుండడంతో అధికారుల చర్యలు తీసుకుని గ్రామీణ ప్రాంతాల్లో రేషన్ దుకాణాలు అందుబాటులో ఉండాలని గ్రామీణ ప్రజలు కోరుకుంటున్నారు

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఉచిత కంటి పరీక్షలకు కూటమి ప్రభుత్వం మంగళం...



- పరీక్షలతో పాటు ఉచిత కళ్ళద్దాల పంపిణీకి బ్రేక్...
- ప్రభుత్వాసుపత్రులలో సీఎంఈఐహో కేంద్రాల సేవల నిలిపివేత...
- పేదల వైద్యంపైహో ప్రభుత్వం చిన్నచూపు..
- ఉచిత కంటి వైద్య పరీక్షల నిర్వహణకు కూటమి ప్రభుత్వం చొరవ చూపాలి...
- వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్

రాయల్ జర్నలిజం (రాయచోటి) అక్టోబర్ 9: కూటమి ప్రభుత్వపాలనలో ప్రభుత్వాస్పత్రులలో కంటి పరీక్షలకు కూటమి ప్రభుత్వం మంగళం పాడిందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. పేదల జీవితాలలో వెలుగులు నింపే కంటి వైద్యాన్ని రద్దు చేసేందుకు ఈ ప్రభుత్వంహో వెనుకాడలేదని, సి హెచ్ సి, ఏరియా ఆసుపత్రుల లో నేత్ర పరీక్షల కేంద్రాలు (ముఖ్యమంత్రి ఈ ఐ సెంటర్) సేవలను నిలిపివేయడం దుర్మార్గమన్నారు. కంటి వైద్యం అందిస్తున్న ఈ ఐ కేంద్రాల గడువు ముగిసినా రెన్యువల్ చేయకుండా వాటిని నిర్వీర్యం చేసేందుకు ఒడిగట్టిందన్నారు. అత్యాధునిక యంత్రాలతోహో నేత్ర పరీక్షలు చేసి ఉచితంగా కళ్ళజోళ్ళు అందించాల్సిన ఈ కేంద్రాలు గత నెల 14 వ తేదీన నుంచి మూతబడడంతో కంటి సమస్యలుతో బాధపడుచున్న పేదలు ప్రయివేట్ గా వైద్యం చేయించుకుంటుండడం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ఈఐ కేంద్రాల సేవలు, కంటి అద్దాల పంపిణీ ప్రక్రియ ఆగిపోవడంపై సంబంధిత వైద్యాధికారులను అడుగుతుంటేహో నేత్ర పరీక్షలకు సబంధించి ప్రయవేట్ కంపెనీతో ఒప్పంద గడువు ముగిసిందని, ఆ సంస్థ మిషన్లతో పాటు కంప్యూటర్ నుహో కూడా తీసుకెళ్లారని చెపుతున్నారన్నారు. సర్వేంద్రియానాం నయనం ప్రదానం పెద్దలు అన్నారన్నారు. చూపు కొద్దిగా మందగించినా జీవనం కష్టమయి,బతుకు భారంగా మారుతుందన్నారు. పేదల వైద్యానికి పెద్దపీట వేసిన గత జగన్ ప్రభుత్వం కంటి వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. సీఎంఈఐ కేంద్రాలకు అప్పటిహో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సాంకేతికను జోడించి అత్యాధునిక యంత్రాలతో పేదలకు మరింత ఉపయోగ పడేలా జీవం పోసి నడిపించారన్నారు. ఆయా ఆసుపత్రులకు వచ్చే రోగులే కాక,నియోజక వర్గంలోని ప్రతి పాఠశాలలోనూ కంటి శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు కంటి పరీక్షలు చేసేవారన్నారు. గత ఏడాది జగనన్న ఆరోగ్య సురక్షహో కార్యక్రమంలో భాగంగా కంటి శిబిరాలతో వేల మందికి పరీక్షలు చేసి,కళ్ళద్దాలను పంపిణీ చేశారన్నారు. ప్రస్తుతం ఈ కేంద్రాలు మూతబడటంతో పేదలు ఆందోళన చెందుతున్నారని ఆయన ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. సేవలు అందిస్తుండగానే ఆటోమేటిక్ గా రెన్యువల్ చేయాల్సి ఉ ఒడగా కూటమి ప్రభుత్వం అందుకు చొరవ చూపకపోవడం ఏంటనిహో ప్రశించారు. పేద వర్గాల వారికి ఎంతో ప్రయోజన కరంగా ఉన్న ఈ ఉచిత కంటి వైద్య పరీక్షల నిర్వహణకు కూటమి ప్రభుత్వం చొరవ చూపాలని శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

**ఆరోగ్యశ్రీ నిర్వీర్యం...**

పేదల ఆరోగ్య ప్రదాయిని ఆరోగ్యశ్రీని కూటమి ప్రభుత్వం నిర్వీర్యంచేసేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు.డా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకాన్ని కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే డా ఎన్ టి ఆర్ వైద్యసేవగా పేరు మార్చారే తప్ప పథకాన్ని బలోపేతం చేయలేదన్నారు. పథక నిర్వహణను ప్రయవేట్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లకు ఇచ్చేందుకు చర్యలు మొదలు పెట్టారన్నారు. దీంతో లబ్దిదారులకు అనుకున్నంత స్థాయిలో మేలు జరగదన్నారు. పథకంలోని జబ్బులను కూడా తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పథకంలో పదిహేనేళ్ళుగా పనిచేస్తున్న ఆరోగ్యమిత్రలు, ఇతర సిబ్బందికి వేతనాలు పెంచక, వారిని తగ్గించేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు.

**ఆరోగ్య ఆసరా నిలిపివేత...**

ఆరోగ్యశ్రీ క్రింద చికిత్స చేయించుకుని రోగి ఇంటివద్ద విశ్రాంతి పొందే సమయంలోహో జీవనభృతి కొరకు ఆరోగ్య ఆసరా క్రింద జగన్ ప్రభుత్వ హయాంలోహో ఆర్థిక సహాయం అందేదన్నారు. 1519 రకాల వ్యాధులలోహో చికిత్సలు, శస్త్ర చికిత్సలుకు చేయించుకున్న రోగులుహో అనంతరం కోలుకునే సమయంలో రోజుకు రూ. 225 చొప్పున, గరిష్టంగా నెలకు రూ. 5 వేలు మరియు వ్యాధి తీవ్రతను బట్టి అదనంగా వైద్య నిపుణులుల సూచనల మేరకు జీవనోపాధి భృతిని అందచేయడం జరిగేదన్నారు. కాన్పు అయిన మహిళలకూ ఆరోగ్య ఆసరా క్రింద రూ 5 వేలు అందేదన్నారు. ఆసుపత్రి నుంచి డిస్చార్జి అయిన 48 గంటల లోపు రోగి బ్యాంకు ఖాతాకు జమ చేయడం జరిగేదన్నారు. అయితే ఈ ప్రభుత్వంలో ఆరోగ్య ఆసరాను నిలిపివేశారని శ్రీకాంత్ రెడ్డిహో దుయ్యబట్టారు.

# కొల్లేరుకు రెగ్యులేటర్ల నిర్మాణం చేపట్టాలి

ఏలూరు రూరల్ (కలకుర్రు) ,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 9 : కొల్లేరుకు రెగ్యులేటర్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని, కొల్లేరు భూములు ఉప్పు నీటి కయ్యలుగా మారకుండా చర్యలు చేపట్టాలని, కొల్లేరు వరదతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం ఏలూరు రూరల్ మండలం పరిధిలోని కలకుర్రు సమీపంలో పెదఎడ్లగాడి వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు కొల్లేరును పరిశీలించారు. కొల్లేరు వరద ముంపు సమస్యలను రైతులను, కొల్లేటి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల కొల్లేరుకు వరద నీరు పెద్ద ఎత్తున రావడంతో ఆక్వా రైతులు, వరి పంట రైతులకు తీవ్ర నష్టం జరిగిందని చెప్పారు. కొల్లేరు వరద ముంపు నివారణకు ప్రభుత్వాలు శాశ్వత చర్యలు చేపట్టాలని కోరారు. గతంలో ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన మిత్రా, శ్రీరామ కృష్ణయ్య కమిటీలు అనేక సూచనలు చేసినా వాటి అమలుకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టకపోవడం అన్యాయమని విమర్శించారు. అక్టోబర్ నుండి జులై వరకు కొల్లేరులో చుక్క నీరు ఉండడం లేదన్నారు. ఉప్పుటేరు నుండి సముద్రపు నీరు కొల్లేరులోకి ఎగదన్నడం వలన భూములు ఉప్పునీటి కయ్యలుగా తయారై పంట భూములు చౌడువారిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చేపల చెరువులకు మంచినీరు అందడం లేదన్నారు. ఉప్పునీరు వల్ల కొల్లేరు లోని మత్స్య సంపద నాశనమై జీవనము కూడా దెబ్బతింటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కొల్లేరులోకి వచ్చిన నీరు సముద్రంలోకి, సముద్రంలోని ఉప్పునీరు కొల్లేరులోకి రాకుండా దుంపగడప,మొల్లపర్రు, పడితడకల వద్ద రెగ్యులేటర్ల నిర్మాణం చేపట్టాల్సి ఉన్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించినా పనులు ప్రారంభించలేదన్నారు. ఇప్పటికైనా రెగ్యులేటర్ల నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు చేపట్టాలని కోరారు. కొల్లేరు వరదతో నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల పెద్దిరాజు, రాజేంద్రప్రసాద్ పలువురు రైతులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధికి కౌన్సిల్ సభ్యులు తమ వంతు కృషి చేయాలి



ఏలూరు సిటీ ,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 9 : నగర అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో కౌన్సిల్ సభ్యులు తమ వంతు కృషి చేయాలని నగర మేయర్ షేక్ నూర్జహాన్ పిలుపునిచ్చారు. ఏలూరు నగరపాలక సంస్థలో ముగ్గురు కోఆప్షన్ సభ్యులు తమ వ్యక్తిగత కారణాల వలన కో ఆప్షన్ పదవికి రాజీనామా చేశారు. వరి స్థానంలో అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని మున్సిపల్ కౌన్సిల్ ప్రకటించింది. ఆ ప్రకటన ప్రకారం ముగ్గురు అభ్యర్థులు తమ అర్హతను ప్రకటిస్తూ దరఖాస్తులు చేసుకున్నారు. దీనిపై బుధవారం ఏలూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరం నందు నగర మేయర్ షేక్ నూర్జహాన్ అధ్యక్షతన కార్పొరేషన్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తొలుత రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం వివిధ కార్పొరేషన్, మున్సిపల్ కార్యాలయాలలో పనిచేసిన ముగ్గురు అధికారులు బదిలీపై ఏలూరు నగరపాలక సంస్థలో బాధ్యతలను చేపడుతున్న సందర్భంగా వారిని (రాజేంద్ర కృష్ణ, సురేంద్ర బాబు, ఎండి రజాక్) కౌన్సిల్ సభ్యులకు పరిచయం చేశారు. అనంతరం హోకోఆప్షన్ సభ్యుల దరఖాస్తుల నగరపాలకసంస్థ కార్యదర్శి షిరాజ్ ఉద్దీన్ వివరాలను వెల్లడించారు. ఆ వివరాల ప్రకారం మాజీ కౌన్సిలర్ కొల్లేపల్లి రాజు తన ప్రతిపాదనను ప్రకటించగా 28వ డివిజన్ కార్పొరేటర్ తంగిరాల అరుణ సురేష్ ఆ ప్రతిపాదనను ఆమోదించారు. అనంతరం మాజీ కౌన్సిలర్, మాజీ డిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం తన ప్రతిపాదనను ప్రకటించగా 2 వ డివిజన్ కార్పొరేటర్ వంకదారు ప్రవీణ్ కుమార్ ఆ ప్రతిపాదనను ఆమోదించారు. తదుపరి 3వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జాలా సుమతి ప్రతిపాదనను 29వ డివిజన్ కార్పొరేటర్ నాయుడు సోము శారద బలపరిచారు. అనంతరం మిగిలిన కౌన్సిల్ సభ్యులు తమ అభ్యర్థిత్వాలను తెలియజేయడంతో ముగ్గురు కో ఆప్షన్ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులను నగర మేయర్ షేక్ నూర్జహాన్ శాలువా, పూలమాలలతో సత్కరించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక పై ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి



రాయల్ జర్నలిజం ,బాపట్ల ,అక్టోబర్ 09:ఉచిత ఇసుక విధానంలో జిల్లాలో రెండు ఇసుక రేవుల నుంచి ఇసుక తొవ్వకానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారికంగా ఆమోదం తెలిపారు. ఉచిత ఇసుక విధానంపై జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జరిగింది. కృష్ణా నది పరివాహక ప్రాంతాలైన కొల్లూరు మండలంలోని జువ్వలపాలెం, గాజుర్లంక గ్రామాలలో ఇసుక లభ్యత ఉన్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఒక్కొక్క రేవు వద్ద 74 వేల టన్నులకు పైగా ఇసుక లభ్యత ఉన్నట్లు తెలిపారు. జీవో ఎంఎస్ నెంబర్ 40 ఆధారంగా రేవుల నుంచి ఇసుక తొవ్వడానికి ఏజెన్సీలను ఆహ్వానిస్తున్నామన్నారు. ఏజెన్సీ ఎంపిక ప్రక్రియ టెండర్ దశలో ఉందన్నారు. గురువారం సాయంత్రం టెండర్ దరఖాస్తులు గడువు ముగుస్తుందని తెలిపారు. ఇసుక రేవుల వద్ద అక్రమ తొవ్వకాలు నియంత్రించాలని ఆదేశించారు. ఇసుక అక్రమ తొవ్వకాలు, రవాణా అరికట్టడానికి ఇద్దరు ఉప తహసిల్దారులు, ముగ్గురు ఆర్ఐలు, పోలీసులను కలిసి కమిటీగా నియమించా మన్నారు. నిరంతరం నిఘా, పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. 9 చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ఉండాలన్నారు. ఇసుక కొనుగోలుపై రూపొందించిన ప్రత్యేక యాప్ పై సచివాల యాల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఉచిత ఇసుక విధానాలు ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా అధికా రులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, మైన్స్ ఏడి రాజేష్, అనుబంధ శాఖల అధికారులు, ఆర్ డి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

## వైభవంగా దసరా ఉత్సవాలు ఆలయాల వద్ద గొప్ప అన్నదాన కార్యక్రమాలు

రామసముద్రం. అక్టోబర్ 9రాయల్ జర్నలిజం: రామసముద్రం మండలంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఆర్ నడింపల్లి పంచాయతీ శ్రీరాములపల్లి గ్రామంలో పాలకోవా అలంకరణలో దుర్గాదేవి అవతారం భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయం



వద్ద గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైభవంగా కొనసాగుతున్న దసరా మహోత్సవాలు శ్రీ చంద్ర శేఖర స్వామి శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి ఆలయాలలో విశేష పూజలు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి వాసవి కన్యా పరమేశ్వరి అమ్మవారు. దుర్గమ్మ దిగువ పేటలో వెలిసిన శ్రీ చంద్రశేఖర్ ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ఘనంగా నవరాత్రి ఉ త్సవాలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలు భాగంగా ఉదయం ఆలయ గుంతల పేటలో వెలసి ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు సరస్వతి దేవిగా దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. గుంత ఎంబడి,కొండూరు. గంపనపల్లి గ్రామాలలో వెలసి ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేసి పల్లి లోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం నందు వేణుగోపాల స్వామి ఆలయం నందు గ్రామ దేవత అయిన గంగమ్మ ఆలయం నందు దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వివిధ రూపాలలో



వివిధ అలంకారాలు భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆ రాత్రి పూట ఆలయ వద్ద సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా భజన కార్యక్రమాలు చెక్కల కోలాటాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కార్యనిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రీ కోదండరాముని వార్షిక బ్రహ్మోత్సవం



రామసముద్రం,అక్టోబర్ 9, రాయల్ జర్నలిజం : రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె పంచాయతీ మట్లవారిపల్లెలో వెలిసిన కోదండ రామస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ నెల 17వ తేదీ వరకు కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు బుధవారం గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మహా భారతం బంగారుపాల్యంకు చెందిన రెడ్డి కుమారి వారి బృందంచే 6తేది నుండి 16వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. 17న గురువారం రాత్రి కోదండ రామస్వామి కల్యాణోత్సవం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, రాత్రి స్వామివారి ఊరేగింపు, రాత్రి ఆలయం వద్ద సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# గత ప్రభుత్వ వైఫల్యం వల్లే అభివృద్ధికి తమపై ఒత్తిడి



రాయల్ జర్నలిజం ,కాకినాడ, అక్టోబర్ 9 : గత వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచక అవినీతి వల్ల అభివృద్ధిలో వెనక పడడంతో కొత్తగా వచ్చిన తమ కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఎంతో ఆశలు పెట్టుకున్నారని అందువల్లే వేగంగా అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నారని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చెప్పారు. బుధవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికలపై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కూటమి నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా ఉమ్మడి గోదావరి జిల్లాతో పాటు కాకినాడ జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముందుగా మాజీ మంత్రి యనమల రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై చర్చించామని దీనికి ప్రతి నియోజకవర్గంలో ఆ ఎమ్మెల్యే బాధ్యత వహించి పట్టబద్రుల జాబితాను సిద్ధం చేయాలని సూచించామన్నారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని దాన్ని గాడిలో పెట్టేందుకు అనేక రకాల అవస్థలు పడుతున్నామన్నారు. సమస్యలు అధికంగా ఉన్నా హామీలు అమలులో ముందుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంకా నిధులు రావాలని వాటిని వచ్చిన నాటి నుంచి రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రజలు అర్థం చేసుకొని అంత వరకు ఓపిక పట్టాలని సూచించారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఆంధ్ర ముందు ఉండాలనే కూటమి లక్ష్యంగా ఆయా నేతలు పనిచేస్తున్నారని యనమల చెప్పారు. గడచిన ఐదేళ్ల టీడీపీ హయాంలో 10.2% ఆర్థిక అభివృద్ధి ఉండగా అది కాస్త గడిచిన ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం కాలంలో మైనస్ నాలుగు శాతానికి పడిపోయిందని యనమల ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క ఆ వైసీపీ పార్టీ వారే బాగుపడ్డారని ప్రజల మాత్రం అప్పులు ఊబిలో కూరుకుపోయారని యనమల చెప్పారు. మంత్రి సుభాష్ మాట్లాడుతూ అరాచక వైసీ ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి సాధించలేదని తమ ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని ఆ అభివృద్ధి వేగంగా జరగాలని వారు కోరుకంటున్నారని చెప్పారు. పట్టభద్రులను ఓటరుగా నమోదు చేయాలని సుభాష్ సూచించారు. అందరు కలిసి పట్టభద్రుల ఎన్నికకు అభ్యర్థిని ఎంపిక చేస్తామని మంత్రి సుభాష్ తెలిపారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, వరుపుల సత్యప్రభ, నాయకులు చిక్కాల రామచంద్రరావు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఏసుదాసు, చప్పిడి వెంకటేశ్వరరావు, రామదేవు సీతయ్య దొర, ఎండి జహీరుద్దీన్ జిలాని, పెంకె శ్రీనివాస్ బాబా, కటకంశెట్టి బాబి తదితరులు పాల్గొన్నారు.

# స్నేహపూర్వక వాతావరణంలో మాత్రమే ఏలూరు వాస్తవికాభివృద్ధి సాధ్యం

ఏలూరు,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 9 :స్నేహపూర్వక వాతావరణంలో మాత్రమే ఏలూరు వాస్తవికాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే బడేటి చంటి అభిప్రాయపడ్డారు. ఆ దిశగా సమర్ధవంతమైన పాలనకు మరింత ప్రేరణ కలిగించేలా సమిష్టి చర్యలకు శ్రీకారం చుట్టానని స్పష్టం చేశారు. ఏలూరు పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా భేటీలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా అధికారం చేపట్టిన తర్వాత ఏలూరు నగర పాలక సంస్థలో నూతనంగా చేపట్టిన పరిపాలనా పరమైన మార్పులపై స్పష్టతనిచ్చారు. అనుభవానికి పట్టం కట్టాలనే ఆలోచనతోనే గతంలో ఉన్న పాలకవర్గంలోని కో - ఆప్షన్ సభ్యుల స్థానంలో టిడిపికి చెందిన ముగ్గురికి ఆ పదవులు కేటాయించామన్నారు.

# రైతు భరోసా త్వరగా ఇస్తే మంచిది: గుత్తా సుఖేందర్

హైదరాబాద్ : ప్రభుత్వంపై శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక వనరులు ఉన్నా లేకపోయినా రేవంత్ ప్రభుత్వం బాగా పనిచేస్తోందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతుల పంట రుణం మాఫీ చేసినట్లు చెప్పారు. అలాగే రైతు భరోసా కూడా తొందరగా ఇస్తే మంచిదని సూచించారు.

కొందరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తనలాంటి వారికి ఇబ్బంది కలుగుతుందని పేర్కొన్నారు.

# దసరా ప్రత్యేకం పాలపిట్ట.. విజయదశమి రోజున ఎందుకు చూస్తారో తెలుసా?



అమరావతి :హిందువులు జరుపుకునే అతి ముఖ్యమైన పంగల్లో దసరా ఒకటి. తెలుగు ప్రజలకు దసరా అతిపెద్ద పండగ. ఇప్పటికే దసరా పండగ సందడి షురువైంది. ఇంకో రెండు రోజుల్లో విజయదశమిని ఘనంగా జరుపుకునేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. ఉద్యోగ, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు సొంతూళ్లకు పయనమవుతున్నారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్స్ దసరాకు ఊరెళ్లే వారితో కిక్కిరిసిపోతున్నాయి. కుటుంబ సభ్యులతో కలిసి దసరా వేడుకలను జరుపుకునేందుకు ప్రజలు రెడీ అవుతున్నారు. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో అంగరంగ వైభవంగా దసరా వేడుకలను జరుపుకుంటుంటారు. విజయదశమి రోజున అంతా ఒక్కచోట చేరి ఆనందంగా గడుపుతుంటారు. విజయానికి ప్రతీక అయిన దసరా పండగను ప్రత్యేకంగా జరుపుకుంటారు. అయితే దసరా పండగ అనగానే టక్కున గుర్తొచ్చేది రావణ దహనాలు. విజయదశమి రోజున దేశవ్యాప్తంగా రావణాసురున్ని దహనం చేస్తుంటారు. చిన్నలు, పెద్దలు అంతా కలిసి రావణ దహనంలో పాల్గొంటుంటారు. ఊరంతా ఒక్కచోట చేరి రావణున్ని దహనం చేస్తుంటారు. విజయానికి ప్రతీక అయిన దసరా రోజున మరో ప్రత్యేకత ఏంటంటే పాలపిట్టను చూడడం. విజయదశమి రోజున పాలపిట్టను దర్శించుకుంటారు. ఈ ఆచారం ఎన్నో ఏండ్లుగా వస్తున్న ఆనవాయితీ. దసరా రోజు శమీ పూజ అనంతరం ప్రజలు పాలపిట్టను దర్శించుకుంటారు. జమ్మి చెట్టు వద్దకు చేరుకుని పూజలు చేసి పాలపిట్ట దర్శనం కోసం చూస్తుంటారు. పాలపిట్టను చూసేందుకు పంట పొలాలు, చెరువుగట్ల వద్దకు ఊరంతా కదిలి వెళ్తుంది. అందుకే దసరా పండుగకు పాలపిట్టకు విడదీయరాని అనుబంధం ఉందంటుంటారు. మరి దసరా రోజునా పాలపిట్టను చూడడానికి గల కారణం ఏంటీ? పాలపిట్ట అంతటి ప్రత్యేకతను ఎందుకు సంతరించుకుంది? విజయ దశమి రోజున పాలపిట్టను ఎందుకు చూస్తారో ఇప్పుడు తెలుసుకుందాం. దసరా రోజు పాలపిట్టకనిపిస్తే ప్రజలు శుభసూచకంగా భావిస్తారు. నీలం, పసుపు రంగుల కలబోతలో ఉండే పాలపిట్ట చూసేందుకు ఎంతో అందంగా ఆకర్షవంతంగా ఉంటుంది. పాలపిట్ట మనశ్శాంతికి, ప్రశాంతతకు, కార్యసిద్ధికి సంకేతంగా భావిస్తారు. చాలామంది ఈ పక్షిని పరమేశ్వరుడి స్వరూపంగా భావిస్తుంటారు. అందుకే దసరా పండుగ రోజు పాలపిట్టను చూస్తే అన్ని శుభాలే జరుగుతాయని విశ్వసిస్తుంటారు. అయితే ఈ నమ్మకం వెనుక పురాణగాథలు అనేకం ప్రాచుర్యంలో ఉన్నాయి. త్రేతా యుగంలో రావణాసురుడితో శ్రీరాముడు యుద్ధానికి బయలుదేరినప్పుడు విజయ దశమి రోజున పాలపిట్ట ఎదురుగా కనిపిస్తుంది. ఆ తర్వాత జరిగిన యుద్ధంలో రాముడు విజయం సాధిస్తాడు. దీంతో పాలపిట్టను రాముడు శుభశకునంగా భావించాడని పురాణాలు చెబుతున్నాయి. ఇక అజ్ఞాత వాసానికి ముందు పాండవులు జమ్మి చెట్టు మీద దాచిన ఆయుధాలను ఇంద్రుడు పాలపిట్ట రూపంలో కాపాలా కాశాడని పురాణ గాథలు చెబుతున్నాయి. అంతేకాదు పాండవులు అరణ్య, అజ్ఞాత వాసాలను అనుభవించిన విషయం తెలిసిందే. పాండవులు దీన్ని ముగించుకుని తిరుగు ప్రయాణమై తమ రాజ్యానికి వెళ్తున్న సమయంలో పాలపిట్ట దర్శనమిచ్చిందని పురాణాలు చెబుతున్నాయి. అప్పటి నుంచి వారి కష్టాలు తొలగిపోయాయి. కురుక్షేత్ర సంగ్రామంలో విజయం సాధించడంతో పాటు పోగొట్టుకున్న రాజ్యాన్ని తిరిగి పొందారు. పాలపిట్ట కనిపించినప్పటి నుంచి పాండవులు ఏం చేసినా విజయాలే కలిగాయాని శాస్త్రాలు వెల్లడిస్తున్నాయి. అందుకే దసరా రోజు పాలపిట్టను చూస్తే శుభాలు కలుగుతాయని ప్రజల ప్రగాఢ నమ్మకం. అందుకే విజయ దశమి రోజు సాయంత్రం జమ్మి పూజ తర్వాత ప్రజలు పాలపిట్ట దర్శనం కోసం వెళ్తుంటారు. పాలపిట్ట దర్శనం అనంతరం ఇళ్లకు చేరుకుంటారు. పురాణాలు, సాంస్కృతిక పరంగా పాలపిట్టకు ఇంతటి ప్రాధాన్యం ఉంది. అందుకే దసరా రోజు పాలపిట్టను దర్శించుకుంటారు. మరి విజయదశమి రోజున పాలపిట్టను దర్శించుకోవడంపై మీ అభిప్రాయాలను కామెంట్ల రూపంలో తెలియజేయండి.

# ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన గామా రే టెలిస్కోప్ లద్దాఖ్‌లో.. ఇక్కడే ఎందుకంటే..?



న్యూఢిల్లీ : ఆసియాలోనే అతిపెద్దదైన గామా రే టెలిస్కోప్ ను లద్దాఖ్ లో ఆవిష్కరించారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ప్రాంతంలో ఏర్పాటుచేసింది కూడా ఇదే కావడం విశేషం. 4,300 మీటర్ల ఎత్తులో ఉన్న హాన్లే ప్రాంతంలో అతిపెద్ద ఇమేజింగ్ చెరెన్‌కోవ్ టెలిస్కోప్‌ను ప్రారంభించారు. మేజర్ అట్మాస్ఫియరిక్ చెరెన్‌కోవ్ ఎక్స్‌పరిమెంట్ గా పిలిచే ఇది ప్రపంచంలోని టెలిస్కోప్‌లలో అత్యంత ఎత్తయినది. ముంబయిలోని బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్.. ఈసీఐఎల్, ఇతర పారిశ్రామిక సంస్థల సాయంతో దీనిని దేశీయంగా రూపొందించడం విశేషం. అధిక శక్తి గామా రే కిరణాలపై శాస్త్రవేత్తలు అధ్యయనం చేయడానికి %హీూజజు% అబ్జర్వేటరీగా ఉపయోగపడనుంది. కాస్మిక్ కిరణాల పరిశోధనలో ఇది భారత్‌ను ముందంజలో ఉంచనుందని పరిశోధకులు భావిస్తున్నారు. సూపర్ నోవా, బ్లాక్ హోల్స్, గామా రేలపై లోతైన అవగాహనకు ఈ అబ్జర్వేటరీ మార్గం సుగమం చేయనుంది. ఇది ప్రారంభానికి ముందే 200 మిలియన్ కాంతి సంవత్సరాల దూరంలోని గామా కిరణాలను గుర్తించి సత్తా చాటింది. 21 మీటర్ల వ్యాసం, 175 టన్నుల బరువు, 356 చదరపు మీటర్ల రిఫ్లెక్టర్ ఏరియాను MACE కలిగిఉంటుంది.

**ఎలా పనిచేస్తుందంటే..?**

సాధారంగా గామా కిరణాలు భూ ఉపరితలానికి చేరవు. భూ వాతావరణం వీటిని అడ్డుకుంటుంది. అయితే.. వాతావరణంతో పరస్పర చర్య ద్వారా ఇవి అధిక శక్తి కణాలను సృష్టిస్తాయి. ఇవి విమాన వేగం కంటే అధిక వేగంతో ప్రయాణిస్తూ.. చెరెన్‌కోవ్ రేడియేషన్‌ను విడుదల చేస్తాయి. అబ్జర్వేటరీలోని మిర్రర్లు, కెమెరాలు వీటిని క్యాప్చర్ చేస్తాయి.

**ఈ ప్రాంతమే ఎందుకు..?**

లద్దాఖ్‌లోని హాన్లే ప్రాంతంలో మేజర్ అట్మాస్ఫియరిక్ చెరెన్‌కోవ్ ఎక్స్‌పరిమెంట్ అబ్జర్వేటరీని ఏర్పాటుచేశారు. ఎన్నో విషయాలను పరిగణనలోకి తీసుకొని ఈ ప్రాంతాన్ని జాగ్రత్తగా ఎంపిక చేశారు. గామా రేలను గుర్తించడానికి అత్యంత తక్కువ లైట్ పొల్యూషన్ ఇక్కడ ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. ఇది అత్యంత ఎత్తయిన ప్రదేశంలో ఉండటంతో.. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల నుంచి కనిపించని మూలాలను గుర్తించడానికి ఇది శాస్త్రవేత్తలకు దోహదపడుతుంది.

**ఇది స్వర్గం లాంటిది**

గామా కిరణాలపై పరిశోధనలు చేసే ఖగోళ శాస్త్రవేత్తలకు హాన్లే ప్రాంతం స్వర్గం లాంటిదని అటామిక్ ఎనర్జీ కమిషన్ ఛైర్మన్ డా.ఏకే మొహంతి తెలిపారు. చీకటి ఆకాశం, తక్కువ తేమ, వాయు కాలుష్యం లేని ఈ ప్రాంతం ఎంతో కీలకమని చెప్పారు. ఇలాంటి గామా రే టెలిస్కోప్‌లను ఇక్కడ మరిన్ని ఏర్పాటుచేయవచ్చని ఆయన వెల్లడించారు.

# ఇదెక్కడి వింత.. ఎడారిలో వరదలు



అమరావతి : ఎడారి దేశంలో వరదలు.. కాస్త షాకింగ్ గా ఉన్నా ఇది నిజమే. తాగడానికి ఒక్క చుక్క నీరు దొరకడమే కష్టమైన ఎడారిలో వరదలొస్తాయని ఎప్పుడైనా ఊహించారా? అది కూడా ప్రపంచంలోనే అతిపెద్ద ఎడారి అయిన సహారా ఎడారిలో వరదలంటే కచ్చితంగా ఆశ్చర్యపోవాల్సిన విషయమే. ఇది నిజంగా ప్రకృతి సృష్టించిన అద్భుతమే. మొరాకోలోని సహారా ఎడారి ప్రపంచంలోని అత్యంత పొడి ప్రదేశాల్లో ఒకటి. అలాంటి ఎడారిలో ఇంత భారీ వర్షం కురుస్తుందని ఎవ్వరూ ఊహించలేదు. దీనిని చూసి అక్కడి శాస్త్రవేత్తలే ఆశ్చర్యపోయారు. గడిచిన 30-50 ఏళ్లలో సహారా ఎడారిలో ఇలాంటి వర్షం కురవడం చూస్తున్నామని పేర్కొన్నారు. సహారా ఎడారి ప్రాంతంలో వేసవి తర్వాత సెప్టెంబరులో కురిసిన వర్షపాతం వార్షిక సగటు కంటే అధికమని అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. మొరాకో రాజధాని రబాత్ కు దక్షిణంగా 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న టాగౌనైట్ అనే గ్రామంలో 24 గంటల వ్యవధిలో 100 మిల్లీమీటర్ల కంటే ఎక్కువగా వర్షపాతం నమోదైందని, ఈ దృశ్యాన్ని చూసి.. పర్యాటకులు ఆశ్చర్యపోయారని పేర్కొంది. ఇసుక తిన్నెల మధ్య కనిపిస్తున్న సరస్సు.. అద్భుతంగా ఉందంటూ సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి. స్థానికులు సైతం ఆ వర్షాన్ని చూసి.. ఇది నిజంగా నమ్మశక్యంగా లేదని చెబుతున్నారు. సహారా ఎడారి ప్రాంతంలో ఇంత తక్కువ సమయంలో అధికంగా కురిసిన వర్షాన్ని వాతావరణ శాస్త్రవేత్తలు ఉష్ణమండల తుపానుగా పిలుస్తారు. రానున్న రోజుల్లో అక్కడి వాతావరణం మరింత మారవచ్చని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గాలిలో తేమ పెరుగుతుండగా.. మరిన్ని తుపానులను చూడబోతున్నట్లు చెబుతున్నారు.

**ఆరేళ్లుగా కరువు :** ఎడారి ప్రాంతమంటేనే కరువు ప్రాంతం. నిత్యావసరాలకు కాదు కదా.. కనీసం దాహం తీర్చుకునేందుకు గుక్కెడు నీళ్లు కూడా దొరకవు. మొరాకోలోని చాలా ప్రాంతాలు ఆరేళ్లుగా కరువుతో అల్లాడుతున్నాయి. నీరు లేక.. పంటలు పండక రైతులు పొలాలను బీడుగా వదిలేశారు. తాజాగా కురిసిన భారీ వర్షం.. రైతుల్లో కొత్త ఆశల్ని చిగురింపజేసింది. జగోరా - టాటా మధ్య 50 ఏళ్లుగా ఎండిపోయిన ప్రసిద్ధ ఇరికి సరస్సు వేగంగా నిండుతున్నట్లు నాసా ఉపగ్రహాలు చూపించాయి.

# జమిలి ఎన్నికలపై కేంద్ర కేబినెట్ చర్చ!



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం (అక్టోబర్ 9) భేటీ అయ్యింది. ఈ భేటీలో ప్రధానంగా ఒకే దేశం ఒకే ఎన్నికలు విధానంపై చర్చ జరిగింది. దేశ వ్యాప్తంగా లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే సారి ఎన్నికలు నిర్వహించాలని కేంద్రం భావిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కేబినెట్ భేటీలో ప్రధానంగా జమిలి ఎన్నికలపైనే చర్చ జరిగింది. దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వరాలు ప్రకటించే విషయంపై కూడా కేంద్ర కేబినెట్ చర్చించి ఆమోదం తెలిపే అవకాశం ఉంది. అలాగే పలు కీలక అంశాలపై కూడా కేంద్ర కేబినెట్ చర్చించే అవకాశాలు ఉన్నాయంటున్నారు. కాగా మంగళవారం (అక్టోబర్ 8) హర్యానా, జమ్మూ కాశ్మీర్ ఎన్నికల ఫలితాలు వెలువడిన సంగతి తెలిసిందే. హర్యానాలో బీజేపీ వరుసగా మూడో సారి విజయం సాధించి హ్యాట్రిక్ సాధించింది. దీంతో ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో బీజేపీ శ్రేణుల సంబరాలు నిర్వహించారు. ఆ సందర్భంగా జరిగిన విజయోత్సవ సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. హర్యానాలో బీజేపీ విజయాన్ని ప్రజా స్వామ్య విజయంగా అభివర్ణించారు. జమ్మూ కాశ్మీర్ లో కూడా బీజేపీ గతంలో కంటే బెటర్ గా పెర్మార్మ్ చేసిందని ఈ సందర్భంగా మోడీ అన్నారు.

# త్వరలో రిటైర్మెంట్.. సీజేఐ చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) ధనంజయ వై.చంద్రచూడ్ పదవీ కాలం నవంబరు 10తో ముగియనుంది. భూటాన్‌లోని 'జేఎస్‌డబ్ల్యూ స్కూల్ ఆఫ్ లా'లో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా సీజేఐ ప్రసంగిస్తూ తన పదవీ విరమణపై కీలక వ్యాఖ్యలు చేశారు. "గత రెండేళ్లుగా నేను అకుంఠిత దీక్షతో పనిచేశాను. నా ప్రొఫెషన్‌కు న్యాయం చేసే సంకల్పంతో సేవలు అందించాను. ఉదయం నిద్రలేచిన దగ్గరి నుంచి నిద్రపోయే వరకు ఉద్యోగంపై సంపూర్ణ నిబద్ధతతో వ్యవహరించాను. అంకితభావంతో న్యాయ సేవలు అందించాననే భావన రోజూ రాత్రి నాకు మంచినిద్రను ఇచ్చేది. నా దేశానికి అత్యంత అంకితభావంతో సేవలు అందించినందుకు గర్వంగా ఉంది" అని సీజేఐ చంద్రచూడ్ చెప్పుకొచ్చారు. భూటాన్ పర్యటన సందర్భంగా ఆ దేశ యువరాణి సోనమ్ దేచన్ వాంగ్‌చుక్, భూటాన్ ప్రధాన న్యాయమూర్తి లియోన్‌పో చోగ్యాల్ డాగో రిగ్జిన్‌లతో సీజేఐ డీవై చంద్రచూడ్ భేటీ అయ్యారు. అక్కడి లా గ్రాడ్యుయేట్లను ఉద్దేశించి సీజేఐ మాట్లాడుతూ.. వ్యక్తిగత విలువతో లా ప్రొఫెషన్‌లో ముందుకు సాగాలన్నారు. సమున్నత ఆశయాలతో జీవిత లక్ష్యాన్ని నిర్ధారించుకోవాలని పిలుపునిచ్చారు. భారతదేశం, భూటాన్ వంటి దేశాలకు సంప్రదాయ విలువలే పునాది అని చెప్పారు. ఆధునికతను అందిపుచ్చుకుంటూనే సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వాతావరణ మార్పులు, పర్యావరణ చట్టాలపై జేఎస్‌డబ్ల్యూ స్కూల్ ఆఫ్ లా ప్రవేశపెట్టబోయే ఎల్ఎల్ఎం కోర్సు ఈ ప్రాంతంలో పర్యావరణ స్పృహ కలిగిన న్యాయవాదులను సిద్ధం చేస్తుందని సీజేఐ చంద్రచూడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. సామాజిక మార్పును సాధించేందుకు న్యాయాన్ని మించిన మహత్తర సాధనం మరొకటి లేదన్నారు. మరింత మంది యువత లీగల్ ప్రొఫెషన్‌లోకి రావాల్సిన అవసరం ఉందని సీజేఐ తెలిపారు.

# ఏపీలో కొత్త రేషన్ కార్డుల జారీకి రంగం సిద్ధం,కొత్త కార్డులపై కీలక అప్డేట్



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కొత్త రేషన్‌కార్డుల జారీకి కసరత్తు చేస్తోంది. ఎన్డీఏ కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల అమలులో లబ్దిదారులను గుర్తించడానికి కూడా రేషన్ కార్డుల్ని ప్రామాణికంగా తీసుకోనున్నారు. ఈ నేపథ్యంలో అర్హులైన పేదలకు త్వరలోకొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుకు రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకునే యోచనలో ఏపీ ప్రభుత్వం ఉంది. మరోవైపు ఏపీలో దాదాపు కోటిన్నర కుటుంబాలకు రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రభుత్వం డిబిటి పథకాలను అందుకుంటున్న కుటుంబాల సంఖ్యలో హేతుబద్దీకరణ చేయాలనే డిమాండ్ ఉంది. గత ఐదేళ్లలో ఇబ్బడిముబ్బడిగా రేషన్ కార్డులను జారీ చేశారు. అనర్హులకు కూడా కార్డులు మంజూరు చేసినట్టు విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో కార్డుల తనిఖీ కూడా చేపట్టనున్నారు. ఆరు సూత్రాల ప్రాతిపదికగా వైసీపీ హయంలో లక్షల మంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, అంగన్ వాడీలు, పారిశుధ్య కార్మికులకు రేషన్ కార్డుల్ని తొలగించారు. వారికి రేషన్ పునరుద్ధరిస్తామని ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చింది. ఇప్పటికే వినియోగంలో ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల మార్పులు, చేర్పులు చేయడానికి అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గురువారం అక్టోబర్ 10న జరిగే మంత్రివర్గ సమావేశంలో కొత్త కార్డుల జారీపై నిర్ణయం తీసుకోనున్నారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వ వంద రోజుల పాలన పూర్తైన నేపథ్యంలో ఎన్నికల హామీలను నేరవేర్చడంపై కూటమి పార్టీలు దృష్టి సారించాయి. ఈ నేపథ్యంలో కొత్తగా రేషన్ కార్డుల జారీతో పాటు పౌర సరఫరాల శాఖలో నెలకొన్న సమస్యల పరిష్కారాన్ని కూడా క్యాబినెట్ భేటీలో ప్రాధాన్యాంశంగా చర్చించే అవకాశాలు ఉన్నాయి.

**తేలనున్న రేషన్ వాహనాల భవితవ్యం**

వైసీపీ హయంలో రేషన్ పంపిణీ కోసం ఎండియూ వాహనాలను ద్వారా రేషన్ సరకుల పంపిణీపై ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయం తీసుకోనుంది. మంత్రివర్గ సమావేశంలో దీనిపై చర్చించనున్నారు. 6 వేల రేషన్ డీలర్ల ఖాళీలను భర్తీ చేయడంతో పాటు కొత్తగా 4 వేలకు పైగా దుకాణాలు ఏర్పాటు చేయన్నారు. ప్రతి రేషన్ దుకాణానికి కనీసం 650-750 కార్డులు ఉండేలా కొత్త దుకాణాలను ఏర్పాటు చేస్తారు. కొత్తగా కార్డుల జారీలో కొత్త రేషన్ కార్డుల మంజూరు, కుటుంబ సభ్యుల చేర్పు, కుటుంబ సభ్యుల తొలగింపు, చిరునామా మార్పు, కార్డులను సరెండర్ చేయడం వంటి కార్యక్రమాన్ని చేపడతారు. ఈనెల 10 తేదీన రాష్ట్ర మంత్రి వర్గం సమావేశంలో కొత్త కార్డులపై నిర్ణయం తీసుకుంటారు.

# అరకిలో బంగారం, 1500 కేజీల స్వీట్స్ సారెను అమ్మవారికి సమర్పించిన భక్తులు.. ఎక్కడంటే



అమరావతి : ఇలా సారేను ఎంత పంచాలి , ఎంత మందికి ఇవ్వాలి అనేది ఎవరి శక్తి , సామర్థ్యాల ఆధారంగా ఉంటుంది. అయితే ఈ సారెను ఎందుకు పంచాలి అంటే ఒక్కొక్కరు ఒక్కో విధంగా చెబుతుంటారు. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వచ్చిన ఆడపిల్లకు అక్కడ ఉండే వ్యక్తులు, బంధువులు అందరూ కొత్త వారు. ఆమెను పరిచయం చేయటంతో పాటు ఇతరులకు నోరు తిపిచేయటం ద్వారా , పసుపు, కుకుమ పంచటం ద్వారా శుభం జరుగుతుందని చెబుతుంటారు. ఇదే సాంప్రదాయం దేవాలయాలకు కూడా కొనసాగుతుంది. ఉత్సవాలు, పండుగల సమయంలో ప్రముఖ దేవాలయాలకు సారెను ఒకదేవాలయం నుంచి మరో దేవాలయానికి తీసుకువెళ్లటం కూడా ఆనవాయితీ, సాంప్రదాయంగా జరుగుతుంది. ప్రస్తుతం దసరా శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా విజయవాడ దుర్గ గుడిలో జరుగుతున్నాయి. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలు ద్వారకతిరుమల, అన్నవరం , కాణిపాకం తదితర అలయాల నుంచి దుర్గామ్మకు సారె ఘనంగా చేరుకుంది. ఇకే ఇదే ఆనవాయితి ఇటీవల కాలంలో గ్రామ దేవతలు కొలువు దీరిన ప్రాంతాల్లోనూ కొనసాగుతుంది. ఆషాడ మాసంలో కూడా అమ్మవార్లకు చీర జాకెట్లతో పాటు పలు రకాల వెరైటీ వంటకాలతో ఆషాడం సారె పెడుతున్నారు. అయితే తాజాగా 1500 కేజీల అంటే సుమారుగా ఒక టన్నున్నర బరువు గల స్వీట్లతో అమ్మవారికి సారె పెట్టారు. 500 గ్రాములు అంటే అర కేజీ బంగారంతో అమ్మవారికి బంగారు కిరీటాన్ని భక్తులు తయారు చేయించి అలంకరించి పూజలు చేశారు. ఆ విషయం జిల్లావ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంసంగా మారింది. గ్రామస్తులు భక్తులే స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో మంచి శుభ పరిణామమని పలువురు భావిస్తున్నారు. ఈ ఘటన ఏలూరు జిల్లా నిడమర్రు మండలం మందలపర్రులో జరిగింది. శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి పంచాయతన క్షేత్రంలో కొలువై ఉన్న అమ్మవారికి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రతి ఏటా ఘనంగా జరుపుతారు. ఉత్సవాల్లో ఆరవ రోజు ధనలక్ష్మి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. ఇందులో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు కోట్ల రూపాయలతో ప్రతియేటా అలంకరణ చేసేవారు. కానీ ఈ సంవత్సరం అందుకు భిన్నంగా ఏర్పాట్లు చేశారు. 1500 కేజీల బరువు గల 11 రకాల స్వీట్లను తయారు చేయించి అమ్మవారికి సారె పెట్టారు. స్థానిక గ్రామస్తులు, భక్తులతో పాటు ఇతర గ్రామస్తులు 2 నుంచి 10 గ్రాముల వరకు బంగారాన్ని అమ్మవారికి స్వచ్ఛందంగా అందించారు. దీంతో రూ. 42 లక్షల విలువ గల 500 గ్రాముల బంగారు కిరీటాన్ని అమ్మవారికి తయారు చేయించి, మంగళ వాయిద్యాలు, మేళ తాళాల నడుమ సుమారు 500 మంది మహిళలతో ఊరేగింపుగా 1500 కేజీల 11 రకాల వెరైటీలతో తయారు చేసిన స్వీట్లు పట్టుకుని, అమ్మవారి కిరీటంతో పాటు ఆలయానికి చేరుకొన్నారు. వీటికి అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో మహిళలు ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. మహా లక్ష్మి అలంకరణలో ఉన్న అమ్మవారిని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, జనసేన నాయకుడు వట్టి పవన్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# జమ్మూకశ్మీర్‌లో కిడ్నాపైన ఆర్మీ జవాన్ మృతదేహం లభ్యం.. ఇండియన్ ఆర్మీ వెల్లడి



న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ ప్రాంతంలో మంగళవారం జరిగిన ఉగ్రవాదుల దాడిలో ఓ టెరిటోరియల్ ఆర్మీ జవాన్ కిడ్నాప్‌కు గురైన సంగతి తెలిసిందే. అయితే కిడ్నాపైన టెరిటోరియల్ ఆర్మీ జవాన్ మృతదేహం బుధవారం లభ్యమైంది. మృతదేహంపై తుపాకీ గాయాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. కిడ్నాప్ అనంతరం ఉగ్రవాదులు ఆర్మీ జవాన్‌ను తీవ్ర చిత్రహింసలకు గురి చేసి, తుపాకులతో కాల్చి చంపినట్లు ఆర్మీ అధికారులు భావిస్తున్నారు. భద్రతా వర్గాల సమాచారం ప్రకారం, అటవీ ప్రాంతంలో మిలిటెంట్ కదలికలను గుర్తించడానికి ఇద్దరు ఆర్మీ జవాన్లు నిఘా మిషన్‌కు పంపారు. అయితే, వీరిద్దరూ తీవ్రవాదుల బృందాన్ని ఎన్‌కౌంటర్ చేశారు. వీరిలో ఒకరు భుజంపై బుల్లెట్ గాయంతో బయటపడగా.. దురదృష్టవశాత్తు మరొక జవాన్‌ను ఉగ్రవాదులు అపహరించారు. మంగళవారం నుంచి సైనికుడు కనిపించకుండా పోవడంతో.. ఆ ప్రాంతంలో భద్రతా బలగాలు భారీ సంఖ్యలో మోహరించి, గాలింపు చర్యలు చేపట్టాయి. ఉగ్రవాదులు ఆర్మీ జవాన్‌ను అపహరించిన కొన్ని గంటల వ్యవధిలోనే అత్యంత కిరాతకంగా హతమార్చారు. జవాన్ డెడ్ బాడీ దక్షిణ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని కోకెర్‌నాగ్‌లోని అటవీ ప్రాంతంలో లభ్యమైనట్లు ఇండియన్ ఆర్మీ వెల్లడించింది. మృతి చెందిన జవాన్‌ను అనంత్‌నాగ్‌లోని ముక్ధంపోరా నౌగామ్‌కు చెందిన హిలాల్ అహ్మద్ భట్‌గా గుర్తించారు. అధికారులు హిలాల్ అహ్మద్ భట్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. భట్ మృతదేహాన్ని వైద్య లాంఛనాల కోసం ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు.

**అసలేం జరిగిందంటే..**

అక్టోబర్ 8న ప్రారంభించిన యాంటీ టెర్రర్ ఆపరేషన్‌లో టెరిటోరియల్ ఆర్మీకి చెందిన 161 యూనిట్‌కు చెందిన ఇద్దరు సైనికులు అనంత్‌నాగ్‌లోని అటవీ ప్రాంతంలో కిడ్నాప్‌కు గురయ్యారు. కానీ, వారిలో ఒకరు బుల్లెట్ గాయాలతో తప్పించుకుని తిరిగి రాగలిగారు. రెండో జవాన్ మాత్రం ఉగ్రమూక చేతిలో చిక్కుకున్నారు. గాయపడిన సైనికుడిని చికిత్స కోసం వైద్య శిబిరానికి తరలించామని, అతని పరిస్థితి నిలకడగా ఉందని ఆర్మీ అధికారులు తెలిపారు. ఇక కనబడకుండా పోయిన జవాన్ కోసం ఆ ప్రాంతంలో ఆర్మీ అధికారులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఇక అక్టోబర్ 5న జమ్మూ కాశ్మీర్‌లోని కుప్వారాలోని నియంత్రణ రేఖ (ఎల్‌ఓసి) వెంబడి ఉగ్రమూక చొరబాటుకు యత్నించగా భద్రతా బలగాలు భగ్నం చేశాయి. ఈ దాడిలో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారని ఇండియన్ ఆర్మీ వెల్లడించింది. మరోవైపు ఈ ఏడాది ఆగస్టులో అనంత్‌నాగ్‌లో భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు సైనికులు మరణించగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనకు ముందు దోడా జిల్లాలో సాయుధ ఉగ్రవాదులతో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో నలుగురు ఆర్మీ సిబ్బంది, ఓ పోలీసు అధికారి మరణించారు. పాకిస్తాన్ మద్దతుదారు జైష్-ఎ-మహ్మద్ అనే ఉగ్రవాద సంస్థకు చెందిన ప్రాక్సీ గ్రూప్‌లోని 'కశ్మీర్ టైగర్స్' చేసినట్లు ప్రకటించాయి.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బుల్లెట్ ట్రైన్ : ఎంపీలకు వెల్లడించిన సీఎం చంద్రబాబు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం మరో శుభవార్త చెప్పింది. బెంగుళూరు, చెన్నై, అమరావతి, హైదరాబాద్ నగరాలను కలుపుతూ బుల్లెట్ రైలును కేంద్రం ప్రతిపాదించిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ఎంపీలకు సీఎం బాబు చెప్పారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు నాయుడు... సోమవారం రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి వివిధ విషయాలపై చర్చించారు. ఆ తర్వాత సీఎం బాబు ఢిల్లీలో అందుబాటులో ఉన్న కూటమి ఎంపీలతో సమావేశమయ్యారు. దేశవ్యాప్తంగా మొత్తం ఏడు మార్గాల్లో ఈ హై స్పీడ్ రైళ్లను నడపాలని రైల్వే శాఖ గతంలో నిర్ణయించింది. మొదటి దశ ప్రతిపాదనల్లో ఆంధ్రప్రదేశ్ లేదన్నారు. కానీ, తాజాగా ఏపీని కూడా ఇందులో చేర్చినట్లు సీఎం... ఎంపీలకు తెలిపారు. దక్షిణాదిలో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, అమరావతి నగరాలు కలిసేలా బుల్లెట్ రైళ్లు నడవడానికి ప్రతిపాదనలు తయారవుతున్నాయని ఆయన చెప్పారు. పూర్తి ప్రతిపాదనలు సిద్ధమైన తర్వాత రైల్వే శాఖ వివరాలు వెల్లడిస్తుందని తెలిపారు. ఇక, రూ.60 వేల కోట్ల పెట్టుబడితో భారీ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసే ప్రయత్నాల్లో ఉన్న భారత్ పెట్రోలియంకంపెనీ.. రామాయపట్నంపై మొగ్గు చూపుతుందని సీఎం తెలిపారు. ఈ రిఫైనరీ ఏర్పాటుకు మచిలీపట్నం పోర్టు ప్రాంతాన్ని ఎంపిక చేసే అవకాశాలు పరిశీలించాలని జనసేన పార్టీకి చెందిన మచిలీపట్నం ఎంపీ బాలశౌరి ఈ సమావేశంలో ముఖ్యమంత్రిని కోరారు. బీపీసీఎల్ తనకు నచ్చిన ప్రాంతాన్ని తాను ఎంపిక చేసుకొంటుందని, ఎక్కడ పెట్టాలన్నది ఆ కంపెనీ ఇష్టమేనని చంద్రబాబు ఆయనకు చెప్పారు. విశాఖ ప్రాంతంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడితో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు రాబోతోందని చంద్రబాబు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు వస్తోందని, దేశంలోనే ఇది అతి పెద్ద ప్రాజెక్టని ఆయన వెల్లడించారు.

# కంగుతిన్న కాంగ్రెస్.. తీవ్రస్థాయిలో విరుచుకుపడిన మిత్ర పక్షాలు



దిల్లీ: ముందస్తు విశ్లేషణలు, అంచనాలను తలకిందులు చేస్తూ..హరియాణాలో కాంగ్రెస్ ఓటమిని చవిచూసింది. కౌంటింగ్ ప్రారంభమైన తొలి గంటల్లో గాలి హస్తం పార్టీ వైపే వీచినా. తర్వాత భాజపా పుంజుకొని, మూడోసారి విజయాన్ని దక్కించుకుంది. ఈ పరిణామాల వేళ.. ఇండియా బ్లాక్ పార్టీలు కాంగ్రెస్ వైఖరిపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇలాంటి తీరు ఎన్నికల్లో ఓటమికి దారితీస్తుంది. అదేంటంటే.. మేము గెలుస్తున్నామని భావిస్తే, ఏ ప్రాంతీయ పార్టీని చేర్చుకోము. కానీ మా పరిస్థితి బాగా లేని రాష్ట్రాల్లో మాత్రం.. ప్రాంతీయ పార్టీలు సహకరించాలి. అహంకారం, ప్రాంతీయ పార్టీలను చిన్నచూపు చూడటం ఈ విపత్తుకు మూలం.. తెలుసుకోండి!.. టీఎంసీ నేత సాకేత్ గోఖలే మేం సూచించిన విషయాల గురించి పట్టించుకొనిఉంటే.. పరిస్థితి వేరేలా ఉండేది. ఈ సాయంత్రం వేరేలా ఉండేది. ఈ రోజు అతడు కూడా నన్ను విడిచిపెట్టినందుకు చింతిస్తున్నాడు. కలిసి నడిస్తే పరిస్థితి మరోలా ఉండేది. ఆప్ నేత రాఘవ్ చద్దా (కాంగ్రెస్‌ను ఉద్దేశించి పరోక్ష పోస్టు)ప్రభుత్వ వ్యతిరేక పవనాలు ఎంత తీవ్రంగా వీచినా.. మరోసారి విజయాన్ని దక్కించుకున్నందుకు భాజపాకు అభినందనలు. కాంగ్రెస్ పార్టీ తన వ్యూహాల గురించి పునరాలోచించుకోవాలి. ఎందుకంటే.. ఎక్కడైతే భాజపాతో ప్రత్యక్ష పోరు ఉంటుందో.. అక్కడ కాంగ్రెస్ బలహీనపడుతోంది. శివసేన (యూబీటీ) నేత ప్రియాంకా చతుర్వేది"హరియాణాలో ఇండియా కూటమి లేదు. కాంగ్రెస్ నేతలు అతివిశ్వాసంతో వ్యవహరించారు. సమాజ్‌వాదీ పార్టీ లేక ఆప్‌తో కలిసివెళ్లి ఉంటే ఫలితాలు వేరేలా ఉండేవి. గతంలో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో కూడా భాజపా అధికారంలోకి రాదని విశ్లేషణలు వినిపించాయి. కానీ హస్తం పార్టీలోని అంతర్గత గందరగోళం భాజపాకు లాభించింది" అని శివసేన (యూబీటీ) పార్టీ పత్రిక తీవ్రంగా స్పందించింది. హరియాణాలో ఇండియా బ్లాక్ పార్టీలైన కాంగ్రెస్, ఆప్ ఒంటరిగా బరిలోకి దిగిన సంగతి తెలిసిందే. అరవింద్ కేజ్రీవాల్ సొంత రాష్ట్రంలో ఆప్ చతికిలపడగా.. కాంగ్రెస్ అనూహ్య ఫలితాన్ని పొందింది. 90 అసెంబ్లీ స్థానాలకుగానూ.. భాజపా 48 సీట్లు సొంతం చేసుకోగా, కాంగ్రెస్ 37 స్థానాలతో రెండో స్థానానికి పరిమితమైంది.

# హర్యానాలో కాంగ్రెస్ ఓటమి.. స్పందించిన రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : హర్యానా ఎన్నికల ఫలితాలపై ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేశాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలైంది. ఈ క్రమంలో ఎన్నికల ఫలితాలపై ఆ పార్టీ అనేక అనుమానాలు వ్యక్తం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో హర్యానాలో పరాజయంపై కాంగ్రెస్ సీనియర్, ఎంపీ రాహుల్ గాంధీ తాజాగా రియాక్ట్ అయ్యారు. ఈ అనూహ్య ఫలితాలను తాము విశ్లేషిస్తున్నామన్నారు. ఈమేరకు 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేశారు. ఇక, జమ్మూకశ్మీర్ ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. ఈ గెలుపు మన రాజ్యాంగం సాధించిన విజయం అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ఆత్మ గౌరవానికి దక్కిన విజయం అని తెలిపారు. ఇక, హర్యానాలో అనూహ్య ఫలితాలపై మేం విశ్లేషణ చేస్తున్నాం.. చాలా అసెంబ్లీ నియోజక వర్గాల నుంచి కంప్లైంట్స్ వస్తున్నాయి.. వాటిని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్తామన్నారు. హర్యానాలో పార్టీ కోసం నిరంతరం పని చేసిన ప్రతి ఒక్కరికీ రాహుల్ ధన్యవాదాలు చెప్పుకొచ్చారు. ప్రజల హక్కులు, సామాజిక, ఆర్థిక న్యాయం, నిజం కోసం మా పోరాటం కొనసాగుతుందన్నారు. ప్రజల గళాన్ని మేం వినిపిస్తూనే ఉంటామని రాహుల్ వెల్లడించారు. అలాగే, హర్యానాలో వరుసగా మూడోసారి బీజేపీ గెలిచింది. ఫలితాల్లో 90 సీట్లకు గానూ 48 చోట్ల విజయం సాధించింది. ఉదయం కౌంటింగ్ ప్రారంభం కాగానే కాంగ్రెస్ ఆధిక్యంలో ఉండగా.. గంట తర్వాత క్రమంగా ఫలితాలు తారుమారవడం స్టార్ట్ అయింది..

# ఉద్యోగుల శాలరీలపై తెలంగాణలో పొలిటికల్ వార్



హైదరాబాద్ : తెలంగాణలోని అధికార కాంగ్రెస్‌ను అనేక అంశాల్లో టార్గెట్ చేస్తున్న బీఆర్ఎస్%ళా% పలు విభాగాల్లోని ఉద్యోగులకు ఇప్పటికీ జీతాలు అందలేదని సర్కార్‌పై విమర్శలు గుప్పించింది. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల రేవంత్ సర్కార్ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ సర్కార్‌కు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. దండగమారి పాలనలో పండుగ పూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఐదారు నెలలుగా జీతాలు లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 10 నెలల్లో తెచ్చిన రూ. 80 వేల కోట్లు అప్పులు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు.

**8వ తేదీ దాటినా జీతాలు ఇవ్వకపోవడం దుర్మార్గం-హరీష్‌రావు**

ఒకటో తేదీన రావాల్సిన జీతాలు.. 8వ తేదీ దాటినా ఇవ్వకపోవడం దుర్మార్గమని మాజీమంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులందరికీ ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి.. సీఎం సీటులో కూర్చున్న తర్వాత ఆ మాటలన్నీ మరిచిపోయారని విమర్శించారు. తెలంగాణలో ఆడపడుచులు ఎంతో ఘనంగా జరుపుకునే బతుకమ్మ, దసరా పండుగ పూట ఆశవర్కర్లకు వేతనాలు చెల్లించకుండా ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం రాజకీయ భాష అదుపు తప్పిందని.. హైదరాబాద్ కళ తప్పిందని.. బ్రతుకు బండి పట్టాలు తప్పిందని ఆరోపించారు.

**బీఆర్ఎస్ నేతలవి అనవసర విమర్శలు- బీర్ల ఐలయ్య**

అయితే తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు అనవసర విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య. సీఎం రేవంత్ ఢిల్లీ టూర్ సహా ప్రతి అంశాన్ని బీఆర్ఎస్ నేతలు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ కంటే తమ పాలన గొప్పగా ఉందన్నారు. ఇప్పటికే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఉద్యోగులకు కూడా జీతాలు ఆలస్యంగా వస్తున్నాయనే వినిపిస్తున్నాయి. తాజాగా రాష్ట్రవ్యాప్తంగా మరికొందరు ఉద్యోగుల పరిస్థితి కూడా ఇలాగే ఉందని బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది.

# కన్నుల పండుగగా వేములవాడలో 'సద్దుల బతుకమ్మ' వేడుకలు..



అమరావతి : దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ పట్టణంలో మంగళవారం బతుకమ్మ పండుగ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. "ఒక్కేసి పువ్వేసి చందమామ ఒక్క జాములై సందమామ%ళా% చూడ జాములై సందమామ" అంటూ సదుల బతుకమ్మ వాయిద్యాల నడుమ పట్టణం ఉత్సాహంతో నిండిపోయింది. తెలంగాణ ప్రత్యేక పండుగ అయిన బతుకమ్మ పండుగను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల కంటే వేములవాడలో ఒక ప్రత్యేకతతో నిర్వహిస్తారు. ఇక్కడ సప్త రాశుల ఆధారంగా ఏడు రోజులపాటు జరిగే సద్దుల బతుకమ్మ వేడుకలు ఎంతో వైభవంగా జరుగుతాయి. ఉత్సవాల మొదటి రోజు నుండే పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో మహిళలు తమ అందమైన బతుకమ్మలను తీసుకువచ్చి, మూలవాగు వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ తెప్ప వద్ద తమ ఆరాధనలు నిర్వహించి ఉత్సవాల్లో పాల్గొన్నారు. పట్టణంలో విద్యుత్ దీపాలతో అలంకరించిన ప్రాంతాలు కాంతులీనగా వెలుగుతుండగా, బతుకమ్మ తెప్ప వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు వేలాది మంది ప్రజల్ని ఆకర్షించాయి. మూలవాగు ప్రాంతం సర్వత్రా పూలతో నిండిపోవడం, ఉత్సాహభరితమైన వాతావరణం చుట్టూ ఆనందాన్ని ప్రసరించింది. ఇందులో ప్రధానంగా ఒగ్గుడోలు నృత్యాలు, మహిళా కళాకారుల కోలాటం ఆటలు ఈసారి మొదటిసారిగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి తమ ఉత్సాహాన్ని ప్రదర్శించి, ఒగ్గుడోలు, కోలాటం ఆటలతో సమయాన్ని ఆనందంగా గడిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా తమ సందడి కలిపారు. ఉదయం మున్సిపల్ కార్యాలయం నుండి శ్రీ దుర్గామాత అమ్మవారి ఊరేగింపు కన్నుల పండుగగా సాగింది. పట్టణమంతటా భక్తుల సందడి నడుమ ఊరేగింపు గంగిరెద్దులు, వాయిద్యాల గోల, సాంప్రదాయ రీతుల మధ్య సాగింది. సద్దుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా ఏడు రోజులపాటు నిర్వహించిన ఈ పండుగకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పట్టణంలో పోలీసు బందోబస్తు పటిష్టంగా ఏర్పాటు చేయబడింది. ముఖ్యంగా ఎస్పీ అఖిల్ మహాజన్, ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డిలు ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు, ఉత్సవాల్లో పాల్గొనే మహిళలు సంతోషంగా ఉత్సవాలను జరుపుకోవడంలో సహకరించారు. ఈ ఏడాది బతుకమ్మ ఉత్సవాలకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, విమలక్క వంటి ప్రముఖులు హాజరై ఉత్సవాల వైభవాన్ని మరింత పెంచారు.

# ఇజ్రాయెల్ సరికొత్త 'లైట్ బీమ్' ఆవిష్కరణ..!



న్యూఢిల్లీ : ఇజ్రాయెల్‌కు చెందిన రఫేల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్ సరికొత్త ఆయుధ సామర్థ్యాన్ని మరికొన్ని రోజుల్లో అమెరికాలో ప్రదర్శించనున్నట్లు ప్రకటించింది. ఈ సంస్థ లైట్ బీమ్ లేజర్ ఇంటర్‌సెప్షన్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసింది. దీనిని వాషింగ్టన్ డీసీలో ప్రదర్శించనున్నట్లు పేర్కొంది. ఇప్పటికే యాంటీ ట్యాంక్ వ్యవస్థగా వాడుతున్న ట్రోఫీ వ్యవస్థలో దీనిని కూడా జత చేయనున్నారు. దీనికి యాంటీ డ్రోన్ సామర్థ్యాన్ని జత చేశారు. షార్ట్ డిఫెన్స్‌లో ఇది మైలురాయిగా మారుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే ఐరన్ బీమ్ లేజర్ డిఫెన్స్ సిస్టమ్ పేరిట ఒక దానిని దాదాపు ఇప్పటికే సిద్ధం చేసింది. మరోవైపు లైట్ బీమ్ వ్యవస్థ సామర్థ్యాలను ఇప్పటికే ఇజ్రాయెల్ దళాలు పరీక్షించాయి. వీటిని గాజాలో లేదా లెబనాన్ పోరులో ఎక్కడ ఉపయోగించిందో మాత్రం వెల్లడించలేదు. ముఖ్యంగా డ్రోన్లపై ఇది సమర్థంగా పని చేయగలదని విశ్లేషకులు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో మోర్టార్ దాడులను తట్టుకోవడానికి దీనిని వాడొచ్చు. రాకెట్లు, దీర్ఘశ్రేణి క్షిపణులపై ఇది అనుకొన్నస్థాయిలో ఫలితాలను ఇవ్వలేదని చెబుతున్నారు. భవిష్యత్తులో ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థలు మొత్తం లేజర్‌పై ఆధారపడే అవకాశం ఉంది. వీటిని ప్రయోగించడానికి కూడా చాలా తక్కువ ఖర్చవుతుంది. ఫలితంగా ప్రస్తుతం ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల్లో వాడే క్షిపణుల వినియోగం తగ్గిపోతుందన్న అంచనాలున్నాయి. లైట్‌బీమ్‌లో కాంతి వేగంతో శత్రు ఆయుధాలపై దాడి చేయడం, అతి తక్కువ ఖర్చు, అన్‌లిమిటెడ్ మ్యాగ్జైన్ వంటి ఫీచర్లు సైన్యానికి బాగా కలిసొచ్చే అంశాలుగా మారనున్నాయి. దీనిని వ్యాన్‌లు, ట్రక్కులు, బ్యాటిల్ ట్యాంక్‌లపై పెట్టి వినియోగించవచ్చు. ప్రస్తుతం డజనుకు పైగా దేశాలు ఇజ్రాయెల్‌కు చెందిన ట్రోఫీ యాంటీ ట్యాంక్ వ్యవస్థను వాడుతున్నాయి. తాజాగా లైట్ బీమ్‌ను వీటికి కూడా అమర్చవచ్చు.

# ఇజ్రాయెల్ సరికొత్త 'లైట్ బీమ్' ఆవిష్కరణ..!



న్యూఢిల్లీ : ఇజ్రాయెల్‌కు చెందిన రఫేల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్ సరికొత్త ఆయుధ సామర్థ్యాన్ని మరికొన్ని రోజుల్లో అమెరికాలో ప్రదర్శించనున్నట్లు ప్రకటించింది. ఈ సంస్థ లైట్ బీమ్ లేజర్ ఇంటర్‌సెప్షన్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసింది. దీనిని వాషింగ్టన్ డీసీలో ప్రదర్శించనున్నట్లు పేర్కొంది. ఇప్పటికే యాంటీ ట్యాంక్ వ్యవస్థగా వాడుతున్న ట్రోఫీ వ్యవస్థలో దీనిని కూడా జత చేయనున్నారు. దీనికి యాంటీ డ్రోన్ సామర్థ్యాన్ని జత చేశారు. షార్ట్ డిఫెన్స్‌లో ఇది మైలురాయిగా మారుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే ఐరన్ బీమ్ లేజర్ డిఫెన్స్ సిస్టమ్ పేరిట ఒక దానిని దాదాపు ఇప్పటికే సిద్ధం చేసింది. మరోవైపు లైట్ బీమ్ వ్యవస్థ సామర్థ్యాలను ఇప్పటికే ఇజ్రాయెల్ దళాలు పరీక్షించాయి. వీటిని గాజాలో లేదా లెబనాన్ పోరులో ఎక్కడ ఉపయోగించిందో మాత్రం వెల్లడించలేదు. ముఖ్యంగా డ్రోన్లపై ఇది సమర్థంగా పని చేయగలదని విశ్లేషకులు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో మోర్టార్ దాడులను తట్టుకోవడానికి దీనిని వాడొచ్చు. రాకెట్లు, దీర్ఘశ్రేణి క్షిపణులపై ఇది అనుకొన్న స్థాయిలో ఫలితాలను ఇవ్వలేదని చెబుతున్నారు. భవిష్యత్తులో ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు మొత్తం లేజర్‌పై ఆధారపడే అవకాశం ఉంది. వీటిని ప్రయోగించడానికి కూడా చాలా తక్కువ ఖర్చవుతుంది. ఫలితంగా ప్రస్తుతం ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల్లో వాడే క్షిపణుల వినియోగం తగ్గిపోతుందన్న అంచనాలున్నాయి. లైట్‌బీమ్‌లో కాంతి వేగంతో శత్రు ఆయుధాలపై దాడి చేయడం, అతి తక్కువ ఖర్చు, అన్‌లిమిటెడ్ మ్యాగ్జైన్ వంటి ఫీచర్లు సైన్యానికి బాగా కలిసొచ్చే అంశాలుగా మారనున్నాయి. దీనిని వ్యాన్‌లు, ట్రక్కులు, బ్యాటిల్ ట్యాంక్‌లపై పెట్టి వినియోగించవచ్చు. ప్రస్తుతం డజనుకు పైగా దేశాలు ఇజ్రాయెల్‌కు చెందిన ట్రోఫీ యాంటీ ట్యాంక్ వ్యవస్థను వాడుతున్నాయి. తాజాగా లైట్ బీమ్‌ను వీటికి కూడా అమర్చవచ్చు.

# The Trusted Trio: Meet BJP's Back-Room Warriors Who Engineered Surprise Haryana Win

The BJP did not defeat just the Congress in Haryana, but 10 years of anti-incumbency, perceived Jat anger, and assumed farmers' frustration. While the post mortem of the party's surprise win in the state will continue, given that no exit poll had predicted the victory, what is beyond any debate is the role of back-room leaders who steered the party, formulating strategies and holding smaller meetings among predictions of a Congress sweep.



**Dharmendra Pradhan**

If anyone should be credited for BJP's surprise Haryana win, it should be Dharmendra Pradhan whose name often does the rounds as the next BJP national president. Pradhan is credited with scripting a photo-finish victory in Odisha, his home state, by painting Tamil IAS officer-turned-politician VK Pandian as an "outsider", apart from raising questions about the health of then chief minister Naveen Patnaik and subtly insinuating that it is at risk at the hands of Pandian. Both campaigns proved to be electorally beneficial for the BJP.For Pradhan, it was a Déjà vu moment when he was asked to oversee the Haryana election - his second stint in the state. Pradhan, who won the Sambalpur seat by a margin of over 1,00,000 votes this time, was the right mix of calm and firm. Senior BJP leader Anil Vij had a glimpse of the latter when he said he too is a claimant to the top job.Instead of holding large gatherings by helicopter, Pradhan travelled across the state by car, organising small meetings. Known for his exceptional organisational skills, and often referred to as Modi's 'Ujjwala Man', Pradhan preferred micromanaging and real-time feedback across Haryana. The man who played a crucial role in successfully handling the NET-NEET paper-leak controversy took a calculated risk of replacing several senior leaders with fresh and more widely acceptable candidates.

**Satish Poonia**

Rajasthan BJP's ex-president is the Haryana state in-charge of the BJP. But there's more to it. Poonia lost the Rajasthan election which created sympathy among Jats. The BJP leadership, which was facing a tough time convincing the Jats of Haryana, sensed an opportunity - in PM Modi's words, BJP saw "Aapda mein avsar".Poonia's political career started with ABVP and he worked his way up to become the BJP chief of Rajasthan. He was the brain behind keeping Babita Phogat as BJP's counter to Vinesh Phogat to battle her volley of allegations after her political plunge. In spite of ill health, he kept visiting the BJP war room, as if with a sense to deliver that he failed to in Rajasthan.

Poonia was elected MLA from Amer seat in the 2018 assembly elections in Rajasthan. Even his detractors admit that his stature has gone up quite a few notches after this election. A person who prefers to stay away from the limelight, who understands 'sangathan' and can take opposing parties together - if BJP has made inroads in the Jat land of Western Haryana amid presumed Jat anger, much of its credit goes to Poonia along with other factors.

**Biplab Deb**

The former Tripura chief minister silently worked as BJP's Haryana election in-charge. For the last two years, with fewer television interviews and certainly even fewer rallies, Deb kept implementing the BJPs plan.Reaching out to a cross-section of communities - Dalit, Jatav, Valmiki, Dhanak, Bishnoi, and Sikh - over the last two years seems to have paid off. Deb often used Chai Pe Charcha - a reach-out weapon employed by PM Modi in 2014 - to reach out to a cross-section of voters in smaller numbers.Deb is also credited with poaching a series of MLAs of ally JJP, creating a rift with the government. Former minister Devender Babli, apart from Sanjay Kablana, and Sunil Sangwan are some of the many names who joined the BJP from the JJP, which ultimately left it weakened and easy to run over for the BJP.The gym instructor-turned-politician is now breaking former allies of the BJP to ensure a smooth run for the party.

## Brij Bhushan Singh's SHOCKING comments on Vinesh Phogat's poll win



Haryana Election Result: BJP leader Brij Bhushan Sharan Singh on Tuesday made controversial comments on Vinesh Phogat's victory from the Julana Assembly constituency, claiming that her being in the Congress is the reason that the party has lost the Haryana Assembly polls despite odds stacked against the incumbent BJP dispensation."Wo jahan jahan jaegi, satyanaash hi hoga (Only destruction follows, wherever she goes," the former BJP MP said .Brij Bhushan also claimed that Phogat used his name to win her electoral debut from the Julana seat, asserting "iska matlab hum mahaan aadmi hain (means I'm a great man)".Many BJP candidates have won on 'jaat' majority seats... The so-called wrestlers in the wrestler's agitation are not heroes of Haryana. Theyare villains for all the junior wrestlers also... If she (Vinesh Phogat) used my name to win, it means I am a great man who helped her win. She won but Congress lost... 'Wo jahan jahan jaegi, satyanaash hi hoga',"

**Vinesh Phogat wins electoral debut**

The BJP leader's reaction came hours after his arch nemesis Vinesh Phogat was declared victorious from the Julana Assembly constituency in the Haryana polls. Hailing her win as the "victory of every struggle, of truth", the wrestler-turned-politician asserted her victory represents the "the fight of every girl, every woman who chooses the path to fight"."This is the fight of every girl, every woman who chooses the path to fight. This is the victory of every struggle, truth. I will maintain the love and trust that this country has given me," Vinesh Phogat said,.Earlier this year, Vinesh Phogat and fellow wrestler Bajrang Punia, had joined the Congress ahead of the Haryana Assembly Elections 2024.In early 2023, Phogat and Punia, along with fellow Olympian Sakshi Malik, had launched a vociferous protest against Brij Bhushan Sharan Singh, then chief of Wrestling Federation of India (WFI), accusing him of sexually abusing female wrestlers, including a minor. Following the month's long protest, the Delhi Police registered two FIRs, including one under the stringent POCSO Act, against Brij Bhushan based on the complaints filed by the wrestlers.

## 'In true spirit of...': Omar Abdullah responds to PM Modi's congratulatory message on J&K victory

National Conference Vice President Omar Abdullah on Tuesday thanked Prime Minister Narendra Modi for congratulating the party on its victory in the Jammu and Kashmir Assembly elections.Omar Abdullah replied to a congratulatory message posted by Prime Minister Narendra Modi on X congratulating the National Conference for victory in the Jammu-Kashmir assembly elections.Omar Abdullah took to X and wrote," Thank you very much for your message of congratulations @narendramodi sahib. We look forward to a constructive relationship in the true spirit of federalism so that the people of J&K may benefit from continued development & good governance. Earlier PM Modi also wrote on X congratulating National Conference for the victory in the Jammu-Kashmir assembly elections and wrote, "I would like to compliment JKNC for their commendable performance in the Jammu and Kashmir Assembly elections."Omar Abdullah on Tuesday also said the INDIA bloc will stake claim to form the government in Jammu and Kashmir only after the alliance partners meet to elect the leader of the coalition in the assembly. "Let the NC legislative party meet, I am not staking a claim to the chief ministership of J-K. It is for the alliance and the elected members to decide who they feel should lead the state over the next five years, and that is as far as I am willing to go," Abdullah told reporters outside his residence. His remarks came after his father and NC president Farooq Abdullah announced Omar would be the chief minister.The junior Abdullah said that as grateful as he was for the vote of confidence reposed in him by the NC president, "this is a decision for the legislative party of the NC" and a decision to be taken by the allies together. "In a couple of days, we will call our legislative party meet where the NC legislative party leader will be elected. Then, we will sit with the alliance to decide who will head it. Then, when we have all the letters of support, we will stake our claim to the LG for government formation," Omar Abdullah added.Omar Abdullah won the party's bastion of Ganderbal in the Jammu and Kashmir assembly election by defeating PDP's Bashir Ahmad Mir by over 10,000 votes. Abdullah has also won the Budgam seat by a margin of over 18,000 votes.



## RG Kar case: Accused Sanjay Roy speaks in court for first time

Kolkata: RG Kar hospital case rape and murder accused Sanjay Roy on Tuesday claimed that he was innocent and had nothing to do with the incident.He was presented in the court in Kolkata today. The CBI submitted a chargesheet against him in the case on Monday.Appearing in court for the first time since his arrest, Roy said, "I have something to say. If I don't be allowed to speak, all blame will be put on me. I have not done anything. I am innocent. I don't know anything about the case." However, the judge pointed out that this was not the way to speak in court. He then asked him to speak to his lawyer who, who will meet him in jail and present his case during the hearing.



**Next hearing on November 4**

"Surely you will get a chance to speak. It is not possible to say this way at the moment. But you have a lawyer, he will go to jail and talk to you. You will tell him everything," the judge told him. The next hearing of the case will be heard on November 4 after the Durga Puja vacation. The charges are likely to be framed against him on the same day. The entire trial process will be conducted on camera. The court will hear the case four to five days a week.

**50 senior doctors of RG Kar Hospital resign**

Meanwhile, close to 50 senior doctors of RG Kar hospital resigned in support of resident doctors, who are on fast unto death since October 5, demanding justice for the rape and murder victim. Shortly after the development, doctors from other medical colleges in the state said they too could resign in support of fasting doctors. On August 9, a junior doctor was allegedly raped and murdered in Kolkata, leading to massive protests across the city and the rest of the country. The accused Rai was arrested in subsequent days.








## ఛాంపియన్స్‌ట్రోఫీ వేదిక మారుతుందంటూ వార్తలు.. స్పందించిన పీసీబీ




ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్థాన్ వేదికగా జరగనుంది. అయితే, భారత్ అక్కడికి వెళ్లేది లేదంటూ స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. దీంతో హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీని నిర్వహించాలని ఐసీసీ యోచిస్తున్నట్లు సమాచారం. ఈక్రమంలో భారత్ ఆడే మ్యాచ్‌లతోపాటు.. సెమీస్, ఫైనల్‌కు చేరుకుంటే వేదికలు కూడా మారిపోతాయని సోషల్ మీడియాలో కథనాలు హల్‌చల్ చేస్తున్నాయి. ఆ వార్తలను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కొట్టిపడేసింది. అలాంటి ఆలోచనే తాము చేయడం లేదంటూ వెల్లడించింది. "భారత్, పాకిస్థాన్ మధ్య రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ.. క్రీడలకు వాటికి సంబంధం లేదని నిరూపించాల్సిన అవసరం ఉంది. తప్పకుండా టోర్నీని విజయవంతం చేస్తామని బలంగా చెబుతున్నాం. ఎలాంటి ఆటంకాలు లేకుండా ఇక్కడే జరుగుతుందని బలంగా భావిస్తున్నాం. మేం స్పష్టమైన వైఖరితో ఉన్నాం. వేదిక మార్పులంటూ వస్తున్న వార్తలు అవాస్తవం. పాకిస్థాన్ నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ వేదిక మారిపోతుందన్న వార్తలను ఖండిస్తున్నాం. టోర్నీని అద్భుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. మా ఆతిథ్యం చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందని భావిస్తున్నాం" అని పీసీబీ తెలిపింది.

**అసలేం జరిగిందంటే..?**

షెడ్యూల్ ప్రకారం.. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనుందని తెలిసినప్పటినుంచి టీమ్ఇండియా మాత్రం ఒకే మాటపై ఉంటూ వస్తోంది. ఇరుదేశాల మధ్య చివరిసారిగా 2008లో ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఆ తర్వాత ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత్ అక్కడికి వెళ్లడం లేదు. తటస్థ వేదికల పైనే ఇరుజట్లూ తలపడుతున్న సంగతి తెలిసిందే. గత ఆసియా కప్ సమయంలోనూ పాక్ తమ దేశానికి భారత్ రావాల్సిందేనని పట్టుబట్టింది. భద్రతాపరమైన కారణాల నేపథ్యంలో తమ జట్టు పాక్‌కు వెళ్లదని బీసీసీఐ చెప్పడంతో హైబ్రిడ్ మోడల్‌లో ఆసియా కప్ జరిగింది. ఇప్పుడు కూడా భారత్ మ్యాచ్‌లను దుబాయ్ లేదా శ్రీలంకకు మార్చేస్తారని సమాచారం. పాక్ పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శించినా .. భారత్ ఆడకపోతే ఆదాయంపరంగానూ ఇబ్బంది తప్పదని దాయాది దేశానికి భయమూ ఉంది. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై ఐసీసీ మాత్రం ఇంకా అధికారికంగా స్పందించలేదు.

## అభిమానులూ.. హార్దిక్ విషయంలో అప్పుడే అంత తొందరొద్దు: ఆర్పీ సింగ్



బంగ్లాదేశ్‌తో తొలి టీ20 మ్యాచ్‌లో హార్దిక్ పాండ్య ప్రదర్శన అభిమానులను ఆకట్టుకుంది. బౌలింగ్‌లో మెరిపించిన ఈ స్టార్ ఆల్‌రౌండర్ బ్యాటింగ్‌లోనూ సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. తనదైన స్టైల్‌లో బౌండరీలను కొట్టి ఫ్యాన్స్‌ను అబ్బురిపరిచాడు. పేస్ బౌలింగ్‌లో 'నో బ్యాక్ లుక్' షాట్‌తో హార్దిక్ తన సత్తా ఏంటో మరోసారి నిరూపించాడు. ఇప్పుడు రెండో టీ20 కోసం భారత్ సిద్ధమవుతోంది. దిల్లీలోని జైట్లీ వేదికగా మ్యాచ్ జరగనుంది. హార్దిక్ మళ్లీ కీలకపాత్ర పోషించాలని కోరుకుంటున్న అభిమానులకు టీమ్ఇండియా మాజీ పేసర్ ఆర్పీసింగ్ కీలక సూచన చేశాడు. అదే సమయంలో పాండ్య గురించి అత్యుత్సాహం తగదని హెచ్చరించాడు. బంగ్లాదేశ్ చిన్న జట్టు అని.. అది కూడా వారు గట్టి పోటీ కూడా ఇవ్వలేకపోతున్నారని గుర్తుచేశాడు. "బంగ్లాదేశ్ వంటి జట్టుతో ఆడినప్పుడు ఓ ఆటగాడిని జడ్జ్ చేయడం సరైంది కాదని నా అభిప్రాయం. ఇప్పుడు బరిలోకి దిగిన బంగ్లా ఎలా ఆడుతుందో అందరూ చూస్తున్నారు. వారు అత్యుత్తమ ఆటతీరు ప్రదర్శించడం లేదు. ఇక్కడ హార్దిక్‌ను తక్కువ చేయడం లేదు. అతడు అత్యుత్తమ ప్లేయర్. ఇలాంటి ఇన్నింగ్స్ ఎన్నో ఆడగల సత్తా ఉన్న ఆటగాడు. గతంలోనూ మనం చూశాం. అలాగని ఇప్పుడీ జట్టుపై విభిన్నమైన షాట్లను కొట్టడంలో ఏమాత్రం ఆశ్చర్యం లేదు. అసలైన పరీక్ష బలమైన జట్టు ఎదురైనప్పుడే ఉంటుంది. సులువుగా మ్యాచ్ గెలుస్తున్నామని భావించినప్పుడు మరింత స్వేచ్ఛగా ఆడేస్తాం. బంగ్లాదేశ్ ఏ దశలోనూ భారత్‌కు సవాల్ విసరలేదు" అని ఆర్పీ సింగ్ వెల్లడించాడు.

**పాండ్య విషయంలో అదే మంచి విషయం**

"పాండ్య కొట్టిన ఫోర్ లేదా సిక్స్ ఇక్కడ విషయం కాదు. అతడు నాలుగు ఓవర్లపాటు బౌలింగ్ చేశాడు. బ్యాటింగ్‌లో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఇది కదా టీమ్ఇండియాకు గుడ్‌న్యూస్. గతంలో అతడు తన పూర్తికోటా ఓవర్లను వేయడం కూడా కష్టంగా ఉండేది. ఇప్పుడు అలవోకగా పూర్తి చేసేస్తున్నాడు. పాండ్య తన ఫిట్‌నెస్‌పై దృష్టిపెట్టాడు. కానీ, బంగ్లాదేశ్‌పైనే కాకుండా రాబోయే సిరీసుల్లోనూ రాణిస్తేనే అతడిపై ఓ అంచనాకు వస్తే బాగుంటుంది" అని వ్యాఖ్యానించాడు.

# త్రివిక్రమ్‌కు మల్టీస్టారర్ రిక్వెస్ట్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ నటించిన 'జిగ్రా' అనే మూవీ దసరాకి ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సినిమాని హిందీతో పాటు తెలుగులో కూడా రిలీజ్ చేస్తున్నారు. రానా దగ్గుబాటి ఈ సినిమాని తెలుగులో సమర్పిస్తున్నారు. స్పై థ్రిల్లర్ జోనర్ లో ఈ మూవీ ఉండబోతోంది. కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మించారు. ఒక అన్న కోసం చెల్లెలు చేసే ఫైట్ గా ఈ మూవీ కథాంశం ఉండబోతోంది. వాసన్ బాలా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబర్ 11న థియేటర్స్ లోకి వస్తోంది. తాజాగా ఈ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో జరిగింది. చాలా రోజుల తర్వాత స్టార్ హీరోయిన్ సమంత ఈవెంట్ కి గెస్ట్ గా రావడం విశేషం. సమంత ఈవెంట్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇదిలా ఉంటే ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ లో అలియా భట్ సమంతపై ప్రశంసలు కురిపించింది. సమంత ఆన్ స్క్రీన్ తో పాటు ఆఫ్ స్క్రీన్ లో కూడా హీరోగా నిలబడిందని అలియా భట్ ప్రశంసించింది. డామినేషన్ వరల్డ్ గా సర్వైవ్ అవ్వడం అంత ఈజీ కాదని, నీ కష్టం, ప్రయాణం అందరికి ఆదర్శం అని చెప్పుకొచ్చింది. అలాగే సమంతతో కలిసి ఒక సినిమాలో నటించాలని అనుకుంటున్నాను. త్రివిక్రమ్ సర్ కథ రాసి దర్శకత్వం వహిస్తే ఎప్పుడైనా నేను సిద్ధం అంటూ అలియా భట్ రిక్వెస్ట్ పెట్టింది. నేను మూవీ ప్రమోషన్స్ కోసం ఈ విషయం చెప్పడం లేదని, మనస్పూర్తిగా నా మనసులో మాటని పంచుకుంటున్న అని అలియా భట్ స్టేజ్ పైనే త్రివిక్రమ్ ని అడిగింది. దానిని త్రివిక్రమ్ శ్రీనివాస్ కూడా పాజిటివ్ గా రియాక్ట్ కావడం విశేషం. త్రివిక్రమ్ శ్రీనివాస్ కూడా సమంత ఉద్దేశించి ఈ ఈవెంట్ లో ఇంటరెస్టింగ్ కామెంట్స్ చేశారు. ముంబై నుంచి అప్పుడప్పుడు హైదరాబాద్ కూడా రావాలని సమంతని త్రివిక్రమ్ కోరారు. నువ్వు చేయవేమో అనుకోని ఇక్కడ ఎవరు నీ కోసం క్యారెక్టర్స్ రాయడం లేదు. తెలుగు సినిమాలు చేస్తానంటే చాలా మంది నీతో వర్క్ చేయడం కోసం సిద్ధంగా ఉన్నారంటూ త్రివిక్రమ్ చెప్పుకొచ్చారు. ఎవరైనా క్యారెక్టర్స్ రాస్తే కచ్చితంగా వస్తానంటూ సమంత కూడా త్రివిక్రమ్ కి సైగలతో సమాధానం చెప్పడం విశేషం. ఇక 'జిగ్రా' ప్రమోషన్స్ లో అలియా భట్ రిక్వెస్ట్ ని త్రివిక్రమ్ కాస్తా సీరియస్ గా తీసుకుంటే మామూలుగా ఉండదు. ఈ ఇద్దరు లేడీ సూపర్ స్టార్స్ తో మూవీ చేస్తే కచ్చితంగా అది పాన్ ఇండియా లెవల్ లో సెన్సేషన్ క్రియేట్ చేయడం గ్యారెంటీ అని సినీ విశ్లేషకులు అంటున్నారు. మరి అది సాధ్యం అవుతుందా లేదా అనేది కాలమే నిర్ణయించాలి.

# జనక అయితే గనక రిలీజ్ ట్రైలర్.. ఎలా ఉందంటే..




సుహాస్ హీరోగా సందీప్ బండ్ల దర్శకత్వంలో తెరకెక్కిన 'జనక అయితే గనక' మూవీ అక్టోబర్ 11న థియేటర్స్ లోకి రాబోతోంది. సూపర్ స్టార్ రజినీకాంత్ 'వేట్టయన్' సినిమాకి పోటీగా సుహాస్ మూవీ రిలీజ్ కాబోతూ ఉండటం విశేషం. అయితే నిర్మాత దిల్ రాజు మాత్రం ఈ సినిమాపై చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. కచ్చితంగా ఈ చిత్రం మంచి కమర్షియల్ సక్సెస్ అందుకుంటుందని భావిస్తున్నారు. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ఈ చిత్ర కథాంశం ఉండబోతోంది. ఇదిలా ఉంటే ఇప్పటికే 'జనక అయితే గనక' ట్రైలర్ ప్రేక్షకుల ముందుకొచ్చిన సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. పిల్లలకి గొప్ప లైఫ్ ఇవ్వాలని ఆశపడే ఒక మిడిల్ క్లాస్ యువకుడిగా సుహాస్ ఈ చిత్రంలో కనిపించబోతున్నాడు. సినిమాలో కావాల్సినంత ఎంటర్టైన్మెంట్ ఉండబోతోందని టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా ఈ మూవీ ప్రీరిలీజ్ ట్రైలర్ ని ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చారు. ఈ మధ్యకాలంలో ప్రతి సినిమా నుంచి రెండు ట్రైలర్స్ రిలీజ్ చేస్తున్నారు. రిలీజ్ కి రెండు, మూడు రోజుల ముందు ఇంటరెస్టింగ్ ట్రైలర్ ని మేకర్స్ విడిచిపెడుతున్నారు. ఈ ట్రైలర్ తో సినిమాపై హైప్ క్రియేట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. 'జనక అయితే గనక' ప్రీరిలీజ్ ట్రైలర్ కూడా యునిక్ ప్రెజెంటేషన్ తో ఉంది. కోర్టు సీన్ ద్వారా ట్రైలర్ ని స్టార్ట్ చేశారు. తరువాత సుహాస్ జాబు ఇంటర్వ్యూకి అటెండ్ కావడం చూపించారు. ఆపై వెన్నెల కిషోర్ సీన్ తో బార్ సీక్వెన్స్ ని ప్రెజెంట్ చేశారు. తరువాత హీరో, హీరోయిన్ మధ్యలో పిల్లల కోసం జరిగే ఫ్యామిలీ డ్రామా ఎపిసోడ్స్ చూపించారు. ఆపై హీరోయిన్ ప్రెగ్నెంట్ అయిన విషయాన్ని రివీల్ చేశారు. అక్కడి నుంచి కథని కోర్టు రూమ్ డ్రామాలోకి తీసుకొని వెళ్లారు. హీరో పిల్లలు కనకపోవడానికి, కోర్టుకి రూమ్ కి మధ్య లింక్ ఏంటి అనేది ఇంటరెస్టింగ్ గా ఈ మూవీ కథనం నేరేట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మధ్యకాలంలో కామెడీ ఎంటర్టైన్మెంట్ కథలకి తెలుగులో మంచి ఆదరణ లభిస్తోంది. ఈ నేపథ్యంలో 'జనక అయితే గనక' మూవీ కూడా కచ్చితంగా ప్రేక్షకులని మెప్పిస్తుందని భావిస్తున్నారు. కంటెంట్ కూడా కొత్తగా ఉండటంతో దసరా ఫెస్టివల్ కి ఫ్యామిలీ ఆడియన్స్ ని మూవీ కచ్చితంగా ఎంటర్టైన్ చేస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ సినిమాకి విజయ్ బుల్గానిన్ మ్యూజిక్ అందించారు. హర్షిత్ రెడ్డి, హన్సిత రెడ్డి దిల్ రాజు ప్రొడక్షన్స్ లో ఈ చిత్రాన్ని నిర్మించారు

# 8 వసంతాలు.. అందరి ఫోకస్ టీజర్ పైనే..



'తను' మూవీ ఫేమ్ ఫణీంద్ర నర్సెట్టి మరల ఆరేళ్ళ గ్యాప్ తర్వాత '8 వసంతాలు' అనే సినిమాని తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఫిమేల్ సెంట్రిక్ కథాంశంతో సిద్ధం అవుతోన్న ఈ చిత్రంలో అనంతిక సునీల్ కుమార్ మెయిన్ లీడ్ రోల్ లో నటిస్తోంది. ఇప్పటికే పోస్టర్స్ తో ఎట్రాక్ట్ చేస్తోన్న ఈ మూవీ క్యారెక్టర్ టీజర్ ని దసరాకి రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ఎనౌన్స్ చేశారు. ఇదిలా ఉంటే తాజా టీజర్ రిలీజ్ డేట్ కన్ఫర్మ్ చేశారు. అక్టోబర్ 12న సుద్ధి అయోధ్య క్యారెక్టర్ టీజర్ ని రిలీజ్ చేయబోతున్నట్లు ట్విట్టర్ లో మేకర్స్ ప్రకటించారు. అలాగే పోస్టర్ కూడా ట్వీట్ కి జత చేశారు. చుట్టూ కురుస్తున్న మంచులో చీర కట్టుకొని పైన దుప్పటి కప్పుకొని ఉన్న హీరోయిన్ ఫోటోని పోస్టర్ లో చూపించారు. ఈ చిత్రాన్ని ఫీల్ గుడ్ లవ్ డ్రామాగా దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి తెరకెక్కించినట్లు పోస్టర్స్ చూస్తుంటే అర్ధమవుతోంది. అందరూ కొత్తవాళ్లతో మూవీ కథని చెబుతున్నట్లు తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్ ని నిర్మిస్తోంది అంటేనే కంటెంట్ లో కచ్చితంగా ఇంటరెస్టింగ్ విషయం ఉంటుందనే అభిప్రాయం పబ్లిక్ లోకి వెళ్ళింది. డైరెక్టర్ ఫణీంద్ర నర్సెట్టి కూడా 'మధురం' అనే ఇండిపెండెంట్ ఫిల్మ్ తో ఒక ప్రేమకథని పొయిటిక్ గా ప్రెజెంట్ చేసి అందరిని ఆకట్టుకున్నాడు. చాందిని చౌదరి లీడ్ రోల్ లో 'తను' అనే సినిమాతో దర్శకుడిగా బిగ్ స్క్రీన్ పై పరిచయం అయ్యాడు. ఈ చిత్రంలో సైకలాజికల్ థ్రిల్లర్ ఎలిమెంట్స్ ని తెరపై చూపించారు. ఇప్పుడు '8 వసంతాలు' చిత్రంలో ఒక అమ్మాయి లైఫ్ జర్నీని ఆవిష్కరించబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. 'హాయ్ నాన్న', 'ఖుషి' సినిమాలకి మ్యూజిక్ డైరెక్టర్ మంచి ఆల్బమ్స్ అందించిన హేసమ్ అబ్దుల్ వాహబ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. దీనిని బట్టి ఈ సినిమాలో కూడా అద్భుతమైన మెలోడీ సాంగ్స్ ఉండే అవకాశాలున్నాయనే టాక్ వినిపిస్తోంది. సుద్ధి అయోధ్య క్యారెక్టర్ టీజర్ రోజే '8 వసంతాలు' మూవీ రిలీజ్ కూడా ఎనౌన్స్ చేసే అవకాశం ఉందనే ప్రచారం నడుస్తోంది. డిఫరెంట్ కాన్సెప్ట్ తో లవ్ డ్రామాగా రాబోయే ఈ మూవీ ఏ మేరకు ప్రేక్షకులని ఎట్రాక్ట్ చేస్తుందనేది వేచి చూడాలి.

## దసరా సినిమాలు.. ఆడియన్స్ ఫస్ట్ ఛాయిస్ ఏది?




టాలీవుడ్ లో సంక్రాంతి తర్వాత దసరా పండుగను సినిమాలకు అతి పెద్ద సీజన్ గా భావిస్తుంటారు. స్టార్ హీరోల దగ్గర నుంచి యంగ్ హీరోల వరకూ.. అందరూ ఫెస్టివల్ హాలిడేస్ ను క్యాష్ చేసుకోవాలని చూస్తుంటారు. ఈసారి విజయదశమికి పెద్ద సినిమాలు లేవు. అర డజనుకు పైగా రిలీజులు ఉన్నాయి కానీ, వాటిల్లో మన అగ్ర హీరోలు నటించిన చిత్రాలేమీ లేవు. 'విశ్వం', 'మా నాన్న సూపర్ హీరో', 'జనక అయితే గనక', 'శ్రీ శ్రీ శ్రీ రాజావారు' వంటి నాలుగు తెలుగు సినిమాలు.. వేట్టయన్, మార్టిన్, జిగ్రా లాంటి మూడు డబ్బింగ్ మూవీస్ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు వస్తున్నాయి. గోపీచంద్ హీరోగా శ్రీను వైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ 'విశ్వం'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లో విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో కావ్య థాపర్ హీరోయిన్ గా నటించింది. అక్టోబర్ 11న ఈ సినిమా విడుదల కానుంది. ఇప్పటికైతే దసరా సినిమాల్లో దీనికే అంతో ఇంతో బజ్ కనిపిస్తోంది. ప్రమోషన్స్ కూడా జోరుగా సాగుతున్నాయి. చాలా కాలంగా సరైన సక్సెస్ లేని గోపీచంద్, వైట్ల శ్రీను ఈ సినిమాతో స్ట్రాంగ్ కంబ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు. దర్శకుడు తన మార్క్ ఫన్ యాక్షన్ ఎంటర్టైనర్ తో రాబోతున్నట్లు ట్రైలర్ తోనే క్లారిటీ ఇచ్చారు. సుధీర్ బాబు హీరోగా నటించిన 'మా నాన్న సూపర్ హీరో' సినిమా కూడా అక్టోబరు 11వ తేదీనే వస్తోంది. లూసర్ ఫేమ్ అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. ఆర్ణ హీరోయిన్ గా నటించగా.. సాయి చంద్, సాయాజీ షిండే కీలక పాత్రలు పోషించారు. ఫాదర్ అండ్ సన్ సెంటిమెంటుతో తీసిన ఎమోషనల్ మూవీ ఇది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. డిఫరెంట్ ప్రమోషన్స్ ఆడియన్స్ దృష్టిని ఆకర్షించాయి. సుహాస్, సంగీర్తన హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'జనక అయితే గనక'. దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించిన ఈ చిత్రానికి సందీప్ రెడ్డి బండ్ల దర్శకత్వం వహించారు. ఈ సినిమా అక్టోబర్ 12న విడుదల కానుంది. ఇదొక కాన్సెప్ట్ బేస్డ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. ఇప్పటి జనరేషన్ లో పెళ్లైన కొత్త జంటలు ఓ బిడ్డకు జన్మనివ్వడానికి ఎందుకంత ఆలోచిస్తున్నారు అనే కొత్త పాయింట్ ను చర్చించబోతున్నారు. ఇటీవల రిలీజైన ట్రెయిలర్ ఇంట్రెస్టింగ్ గా ఉంది. రజనీకాంత్ హీరోగా నటించిన 'వేట్టయన్: ది హంటర్' సినిమా అక్టోబరు 10వ తారీఖున అన్ని భాషలలో పాటుగా తెలుగులోనూ విడుదలకానుంది. జై భీమ్ ఫేమ్ టీజే జ్ఞానవేల్ ఈ చిత్రానికి దర్శకుడు. అమితాబ్ బచ్చన్, రానా దగ్గుబాటి, ఫహాద్ ఫాజిల్, మంజు వారియర్, రితికా సింగ్ ఇతర ప్రధాన పాత్రలు పోషించారు. ఆసియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్స్ ఈ చిత్రాన్ని మన దగ్గర రిలీజ్ చేస్తోంది. ఎందుకనో తెలుగులో పెద్దగా ప్రమోషన్స్ చేయడం లేదు. అర్జున్ మేనల్లుడు ధృవ సర్జా నటించిన కన్నడ డబ్ మూవీ 'మార్టిన్' కూడా ఫెస్టివల్ రేసులో నిలుస్తోంది. అక్టోబర్ 11న థియేటర్లలో విడుదల కానుంది. ఆలియా భట్ ప్రధాన పాత్ర పోషించిన హిందీ డబ్బింగ్ మూవీ 'జిగ్రా' సైతం అదే రోజున రిలీజ్ అవుతోంది. హీరో రానా ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. వీటి మధ్యలో 'శ్రీ శ్రీ శ్రీ రాజావారు' అనే సినిమా కూడా వస్తోంది. జూనియర్ ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్ హీరోగా నటించిన ఈ చిత్రం అక్టోబరు 10న రానుంది. ఇలా వేటికవే ప్రత్యేకమైన 7 సినిమాలు దసరా బరిలో నిలుస్తున్నాయి. వీటిల్లో ఏవేవి ఆడియన్స్ ను ఆకట్టుకొని మంచి వసూళ్లు రాబడతాయో చూడాలి.

## 'ది రాజా సాబ్'.. డార్లింగ్ ఫ్యాన్స్‌కు క్రేజీ అప్డేట్!

రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం పలు పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ తో బిజీగా ఉన్నారు. మారుతీ దర్శకత్వంలో ఆయన హీరోగా నటిస్తున్న తాజా చిత్రం "ది రాజా సాబ్". ఇదొక రొమాంటిక్ హారర్ కామెడీ. డార్లింగ్ తన కెరీర్ లోనే తొలిసారిగా ఇలాంటి జోనర్ లో నటిస్తున్నారు. ఇందులో ఆయన సరికొత్త లుక్ లో కనిపించబోతున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్, ఫ్యాన్ ఇండియన్ గ్లింప్స్ ఫ్యాన్స్ ను విశేషంగా ఆకట్టుకున్నాయి. అయితే ఇప్పుడు వారిని మరింత ఎగ్జైట్ చేసే ఓ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. 'ది రాజా సాబ్' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. నవంబర్ నెలాఖరులోపు తన పోర్షన్ షూటింగ్ మొత్తం పూర్తి చేసి, తన కొత్త సినిమా సెట్స్ లో అడుగుపెట్టాలని ప్రభాస్ నిర్ణయించుకున్నాడట. ప్రస్తుతం హైదరాబాద్ నగర శివార్లలో వేసిన ఓ భారీ సెట్ లో చిత్రీకరణ జరుపుకుంటోంది. ఈ షెడ్యూల్ లో ప్రభాస్ మీద ఓ కీలకమైన అండర్ వాటర్ యాక్షన్ సీక్వెన్స్ ను షూట్ చేస్తున్నారని సమాచారం. ఈ యాక్షన్ ఎపిసోడ్ సినిమాలో హైలైట్ గా నిలుస్తుందని అంటున్నారు. 'రాజా సాబ్' హార్రర్ కామెడీ కాబట్టి గ్రాఫిక్స్ కి అధిక ప్రాధాన్యత ఉండనుంది. వీలయినంత త్వరగా చిత్రీకరణ పూర్తి చేసి, పోస్ట్ ప్రొడక్షన్ మీదకు వెళ్ళాలని ప్లాన్ చేసుకున్నారు మారుతి. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తి చేసారు. ప్రభాస్ ఎపిసోడ్‌లు, సాంగ్స్ మాత్రమే పెండింగ్ ఉన్నాయి. నిన్న డైరెక్టర్ బర్త్ డే సందర్భంగా సెట్స్ నుంచి షూటింగ్?కు సంబంధించిన ఓ మేకింగ్ వీడియోను మేకర్స్ రిలీజ్ చేశారు. ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్సాహంగా చిత్రీకరణ చేస్తున్నట్లు ఈ వీడియో చూస్తే అర్థమవుతుంది. చివర్లో హీరో ప్రభాస్.. మారుతి భుజంపై చేయి వేసి నిలబడిన స్టిల్ హైలైట్?గా నిలిచింది. 'ది రాజా సాబ్' సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిధి కుమార్ వంటి ముగ్గురు హీరోయిన్లు నటిస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com